తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్
నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com
for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 291 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 2 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ముగిసిన సర్పంచుల పదవీకాలం

**కాలం ముగిసింది పదవికే కానీ ప్రజా సేవకు కాదు : కేటీఆర్**



2 లో..

## అటవీశాఖ రుసుము నుంచి మేడారం భక్తులకు మినహాయింపు

**పర్యావరణ రుసుమును నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం**



2 లో..

## టిఎస్ఆర్టీసీలో పురుషుల ప్రయాణానికి కీలక నిర్ణయం

**పురుషుల కోసం ప్రత్యేక బస్సు సర్వీసులు**



2 లో..

## జీడీపీ రేటు పెరుగుతుంటే తలసరి ఆదాయం అంతగా పెరుగడంలేదేందుకు

**మధ్యంతర బడ్జెట్ పై ప్రశ్నించిన మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి చిదంబరం**



2 లో..




# పదేళ్ల తర్వాత మళ్లీ గ్రామాల్లో ప్రత్యేక పాలన




**12,769 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించిన ప్రభుత్వం**

- సర్పంచ్‌ల రికార్డుల సీజ్ కి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు
- రికార్డులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు
- ప్రత్యేక అధికారి, కార్యదర్శికి జాయింట్ చెక్ పవర్
- నేటి నుండి విధుల్లో చేరనున్న ప్రత్యేక అధికారులు

2

## ప్రజా పాలన దరఖాస్తులపై సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ

**దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని ఆదేశించిన సీఎం**

హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): ప్రజాపాలను సంబంధించిన దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సచివాలయంలో నిర్వహించిన సమావేశమయ్యారు. కేంద్ర కేబినెట్ సబ్ కమిటీతో కలిసి ప్రజా పాలన దరఖాస్తులపై సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ నిర్వహించారు. ప్రజా పాలన దరఖాస్తుల్లో డూప్లికేట్, పలు తప్పులు ఉండటంతో అర్హులైన వారు నష్టపోకుండా ఉండేందుకు దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా గత

మిగతా 2 లో





## శాసనసభ సభ్యుడిగా కేసీఆర్ ప్రమాణస్వీకారం

**అసెంబ్లీకి తరలి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు**

**ప్రమాణం అనంతరం ప్రతిపక్ష నేత కార్యాలయంలో పూజలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): శాసనసభ సభ్యుడిగా బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రమాణస్వీకారం చేశారు. స్పీకర్ ఛాంబర్‌లో సభాపతి గడ్డం ప్రసాద్ కేసీఆర్‌తో ప్రమాణం స్వీకారం చేశారు. కేసీఆర్ ప్రమాణస్వీకారం కార్యక్రమం సందర్భంగా అసెంబ్లీకి భారత రాష్ట్ర సమితి

మిగతా 2 లో

## ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారులపై కఠినంగా చర్యలు

**అనుమతి లేకుండా చేసే సొంత నిర్ణయాలను సహించేది లేదు**

**వ్యవసాయ కనెక్షన్ల తనిఖీలపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం**



2



## రాష్ట్రం కోసం పోరాడిన ప్రొ. కోదండరాంకు పదవస్తే విమర్శలెందుంకు

**బిఆర్ఎస్ నేతలను ప్రశ్నించిన మంత్రి సీతక్క**

.. వివరాలు 2లో

## ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చెయ్యి

**కేంద్ర బడ్జెట్‌ను విమర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**



2లో..

# పదేళ్ల తర్వాత మళ్లీ గ్రామాల్లో ప్రత్యేక పాలన

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ ల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఆయా మండలాలకు చెందిన ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంపీఓ, డీటీ, ఆర్ఐ, ఇంజనీర్లు, ఇతర గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా ఉన్నతాధికారులు నియమించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడంతో పదేళ్ల తర్వాత మళ్లీ గ్రామాల్లో ప్రత్యేక పాలన ప్రారంభమయింది. సమైక్య రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్న 2011 నుంచి 2013 వరకు, 2018లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి. ఇదివరకు సర్పంచ్‌ల వద్ద ఉన్న డిజిటల్ కీలు, చెక్కులు, ఇతర రికార్డులన్నీ సీజ్ చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. రికార్డులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటి వరకు సర్పంచులు, ఉప సర్పంచులకు జాయింట్ చెక్‌పవర్ కొనసాగగా, శుక్రవారం నుంచి ప్రత్యేక అధికారి, కార్యదర్శికి జాయింట్ చెక్ పవర్‌ను ప్రభుత్వం కల్పించింది. డిజిటల్ కీకి అధీకృత అధికారిగా ప్రత్యేక అధికారి ఉంటారు. డిజిటల్ కీ, చెక్కులు, రికార్డుల్లో ఏదైనా సమస్య తలెత్తితే కార్యదర్శిదే బాధ్యత అని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఇక నుంచి గ్రామ పంచాయతీల్లో వచ్చే నిధులన్నింటికీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రస్తుతం డిజిటల్ సంతకాల కీలు, పెన్‌డ్రైవ్‌ల రూపంలో సర్పంచులు, ఉప సర్పంచుల వద్ద ఉండేవి ఇకనుండి వారి నుండి పంచాయతీ కార్యదర్శులు స్వాధీనం చేసుకోనున్నారు. శుక్రవారం నుండి విధుల్లో చేరనున్న ప్రత్యేక అధికారులకు ప్రభుత్వం డిజిటల్ సంతకాల కీలను ఇస్తున్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి అధికారుల సంతకాలతో నిధులు డ్రా చేసుకొని వెచ్చించే వీలుంటుంది.



## ప్రజా పాలన దరఖాస్తులపై సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ

మొదటి పేజీ తరువాయి

ఏడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టారు. ఇందులో ప్రభుత్వం ప్రకటించిన అయిదు గ్యారంటీలకు అర్హులైన వారందరి నుంచి గ్రామసభలు, వార్డు సభల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. అయిదు గ్యారంటీలకు మొత్తం 1,09,01,255 దరఖాస్తులు నమోదయ్యాయి. జనవరి 12వ తేదీ నాటికే వీటికి సంబంధించిన డేటా ఎంట్రీ రికార్డు సమయంలో పూర్తి చేసినట్లు అధికారులు సీఎంకు నివేదించారు. వచ్చిన దరఖాస్తుల్లో కొందరు ఒకే పేరుతో రెండు మూడు దరఖాస్తులు ఇచ్చారని, కొన్నింటికి ఆధార్, రేషన్ కార్డు నెంబర్లు లేవని అధికారులు వివరించారు. అలాంటి దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని, అవసరమైతే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన జరపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అర్హులైన వారెవరూ నష్టపోకుండా ఒకటికి రెండు సార్లు సరి చూడాలని కోరారు. దరఖాస్తుల్లో తప్పులుంటే వాటిని సరిదిద్దుకునేందుకు ఎంపీడీవో ఆఫీసుల్లో లేదా తదుపరి నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో మరోసారి అవకాశమిచ్చే ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. గ్యారంటీల అమలుకు లేని పోని నిబంధనలు పెట్టి ఎవరినీ ఇబ్బంది పెట్టవద్దని చెప్పారు. దరఖాస్తు చేసిన వారిలో అర్హులైన వారందరూ లబ్ధి పొందేలా చూడాలని అన్నారు. దరఖాస్తు చేయని వారుంటే నిరంతర ప్రక్రియగా మళ్లీ దరఖాస్తు చేసే అవకాశం కల్పించాలని సీఎం ఆదేశించారు.

## ప్రజలను ఇబ్బంది పెటట్టే అధికారులపై కఠినంగా చర్యలు



హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): ప్రజలను ఇబ్బంది పెట్టి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తించే అధికారులపై కఠినంగా ఉంటామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అధికారులు తమకు తోచినట్లుగా సొంత నిర్ణయాలు తీసుకుంటే సహించేది లేదని అన్నారు. ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో రైతులకు సంబంధించిన వ్యవసాయ కనెక్షన్లపై తనిఖీలు చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సచివాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల సమీక్ష జరుగుతుండగా ఈ అంశం చర్చకు వచ్చింది. రైతుల వ్యవసాయ కనెక్షన్లపై సర్వే చేయాలని చెప్పిందెవరు.. తనిఖీ చేయాలని ఆర్డర్లు ఇచ్చింది ఎవరు%@% అని సమీక్షలో ఉన్న ట్రాన్స్ కో సీఎండీ రిజ్వీని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకున్నారా.. లేదా.. అని ఆరా తీశారు. సమావేశంలోనే ఉన్న ఉప ముఖ్యమంత్రి, విద్యుత్తు శాఖ మంత్రి భట్టి విక్రమార్క స్పందించి రైతుల కరెంట్ కనెక్షన్ల తనిఖీ, సర్వే చేసిన విషయం తన దృష్టికి వచ్చిందని సీఎంకు వివరించారు. శాఖాపరమైన నిర్ణయమేదీ లేకుండానే డిస్కం డైరెక్టర్ (ఆపరేషన్స్) జె.శ్రీనివాసరెడ్డి సొంతంగా ఆదేశాలు ఇచ్చాడని, ఆయన ఆదేశాల మేరకు అక్కడున్న ఎస్ఈ ఎన్ఎస్ఆర్ మూర్తి ఈ చర్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలోనే డైరెక్టర్ శ్రీనివాసరెడ్డిని విధుల నుంచి తొలిగించామని, ఎస్ఈని అక్కడి నుంచి బదిలీ చేశామని ఉప ముఖ్యమంత్రి జరిగిన సంఘటనను మొత్తం వివరించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు ప్రయత్నిస్తే ఇలాంటి చర్యలు తప్పవని, తమకు తోచినట్లు సొంత నిర్ణయాలు తీసుకొని ఉద్యోగాలు పోగొట్టుకోవద్దని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు.

## శాసనసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన కేసీఆర్

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యేలు తరలివచ్చారు. నవంబర్‌లో నెలాఖరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గజ్వేల్ శాసనసభ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన విషయం తెలిసిందే. డిసెంబర్‌లో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలందతో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ ప్రమాణం చేయించిన విషయం తెలిసిందే. అయితే, ఆ సమయంలో ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో పడిపోగా తుంటికి గాయమైంది. ఆ తర్వాత ఆయన హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలోకి చికిత్స తీసుకొని కోలుకున్నారు. ఈ క్రమంలో ఆయన ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణం అనంతరం అసెంబ్లీలోని ప్రతిపక్ష నేత కార్యాలయంలో పూజలు చేశారు. బీఆర్ఎస్ శాసనసభ పక్ష నేతగా కేసీఆర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎన్నుకున్న విషయం తెలిసిందే. కార్యక్రమంలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## రాష్ట్రం కోసం పోరాడిన ప్రొ. కోదండరాంకు పదవస్తే విమర్శలెందుంకు

హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీ పదవి ఇస్తే బిఆర్ఎస్ నేతలు సహించలేకపోతున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీతక్క మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన కోదండరాంకు పదవి ఇస్తే ఎందుకు విమర్శలు చేస్తున్నారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంతో వెనుకబడిందన ఈ జిల్లాకు గత ప్రభుత్వం కనీసం మంచినీరు కూడా ఇవ్వలేదని విమర్శించారు. సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు. శుక్రవారం ఇంద్రవెల్లిలో నిర్వహించే ముఖ్యమంత్రి బహిరంగ సభకు ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. తాను ఆదివాసీ బిడ్డనని ఆదివాసీలు ఎక్కువగా ఉండే ఆదిలాబాద్ జిల్లాకు తనను ఇంఛార్జ్ మంత్రిగా వేయడం తన అదృష్టమన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి తన లక్ష్యమన్నారు. ఇంద్రవెల్లి అమరవీరుల కుటుంబాలను, 1981లో అక్కడ పోలీసుల కాల్పుల్లో గాయపడినవారిని ఆదుకుంటామని సీతక్క తెలిపారు. బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు, ఆర్థిక సహాయం అందించడం సహా అన్ని రకాల సహకారాలు అందిస్తామని వ్యాఖ్యానించారు. బాధిత కుటుంబాల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశ పెడతామన్నారు. అంతర్గత ప్రాంతాలకు కొత్త రోడ్లు వేయడం, సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి దృష్టి సారిస్తున్నారన్నారు. రోడ్లు, నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు ఇస్తామని, ఇప్పటికే ఉన్న వాటికి మరమ్మతులు చేస్తామని వెల్లడించారు.

ఇంద్రవెల్లి అమరవీరుల వివరాలు, 1981 ఏప్రిల్ 20న జరిగిన పోలీసు కాల్పుల్లో గాయపడిన వారి వివరాలు, వారి కుటుంబ వివరాలను సేకరిస్తామని తెలిపారు. ఆదివాసీలు, వారి దేవుళ్ల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంతో గౌరవముందని ఆదివాసీల దేవుళ్ళ ఆశీస్సులతో తాను సీఎంను అయ్యానని రేవంత్ రెడ్డి బలంగా నమ్ముతారన్నారు.

## ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చెయ్యి

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చెయ్యి చూపారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. తెలంగాణ విభజన సందర్భంగా పొందుపర్చిన వాటికి నిధులు కేటాయించలేదని అన్నారు. కాళేశ్వరానికి జాతీయ హోదా ప్రకటించలేదని, ఇప్పుడు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్రం నిధులు ప్రకటించకపోవడంతో తెలంగాణ పట్ల కేంద్రం చిన్నచూపు చూపుతున్నదని వారన్నారు. కేంద్రం తీసుకొచ్చిన పంటల మద్దతు ధర గ్యారెంటీ చట్టం, విద్యుత్ సవరణ చట్టం 2022 రద్దు, రుణమాఫీ తదితర అంశాలపట్ల ఢిల్లీలో 13 నెలల పాటు ఆందోళన చేసిన రైతులకు తాత్కాలిక ఉపశమనం కల్పించి నేడు బడ్జెట్‌లో వారికి సంబంధించిన కేటాయింపు లేకపోవడం నమ్మించి మోసం చేయడమే అవుతున్నదని కూనంనేని అన్నారు. ఇది ముమ్మాటికి ఎన్నికల బడ్జెట్‌గానే ఉన్నదని వారన్నారు. పేద, మధ్యతరగతి ఇచ్చే సబ్సిడీలను భారీగా కోత విధించారని విమర్శించారు. గత బడ్జెట్‌లో ఆహార, ఎరువులు, పెట్రోలియం సబ్సిడీలో 4.13 లక్షల కోట్లు కేటాయించగా వచ్చే బడ్జెట్‌లో 3.70 లక్షల కోట్లు మాత్రమే కేటాయించడమేంటే రూ.43 వేల కోట్లు కోత విధించారని మండిపడ్డారు. పేదరికం తగ్గించడమంటే ఇదేనా అని నిలదీశారు. రెండేళ్ళ క్రింద ఉపాధి హామీ పథకానికి రూ.90,860 కోట్లు కేటాయించి, వచ్చే రూ. 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. అప్పులు సైతం విపరీతంగా పెరిగాయని, భారతదేశ అప్పులు రూ. 168.3 లక్షల కోట్లకు చేరుకుంటుందని, గత బడ్జెట్ కంటే 16 లక్షల కోట్లు అధికమని అన్నారు. ఒకవైపు ఎన్నడూ లేని విధంగా ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత రేటు పెరుగుతుంటే అందుకు విరుగుడు చర్యలు కాకుండా సబ్సిడీలపై, ఉపాధి హామీపై కోత విధించడమంటే వైరుధ్యాల బడ్జెట్ అన్నారు.

## ముగిసిన సర్పంచుల పదవీకాలం

హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం నేటితో ముగిసింది. శుక్రవారం నుంచి రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి రానుంది. ఈ క్రమంలో సర్పంచ్‌లు తమ పదవి నుంచి వైదొలగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్ ) ద్వారా స్పందించారు. ఇది సర్పంచ్ పదవికి మాత్రమే విరమణ తప్ప ప్రజాసేవకు కాదని అన్నారు. ఐదేళ్ల కాలం తెలంగాణ ప్రజానీకానికి ఇతోధికంగా సేవచేసిన గ్రామ సర్పంచ్‌లు పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా వారికి కేటీఆర్ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ గ్రామాల్లో నర్సరీలు, పల్లె ప్రకృతివనాలు, వైకుంఠ ధామాలు నెలకొల్పడంలో, దేశానికి ఆదర్శంగా నిలిపిన కృషిలో సర్పంచ్‌ల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. వాళ్లు మరింతకాలం ప్రజాసేవలో ఉండాలని ఆశిస్తున్నానని అన్నారు.

## అటవీశాఖ రుసుము నుంచి మేడారం భక్తులకు మినహాయింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): ఈ నెలలో జరగనున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నది. దీనిలో భాగంగా జాతర ముగిసే వరకు అక్కడ అటవీశాఖ వసూలు చేస్తున్న పర్యావరణ రుసుమును నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుందని మంత్రి తెలిపారు. ఫిబ్రవరి 2 నుంచి 29 దాకా పర్యావరణ రుసుము (ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ ఫీజు) వసూలు నిలిపివేస్తున్నట్లు అటవీ శాఖ తెలిపింది. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జాతరకు వచ్చే వాహనాలు, రద్దీ నియంత్రణ కూడా కొంత మేరకు సులువు అయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం ములుగు జిల్లా అటవీ అధికారి తక్షణ చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో తెలిపారు. ఏటూరు నాగారం అభయారణ్యం పరిధిలో పస్రా, తాడ్వాయి, ఏటూరు నాగారంల నుంచి వచ్చే వాహనాల నుంచి నామమాత్రపు పర్యావరణ రుసుమును ఇప్పటిదాకా అటవీ శాఖ వసూలు చేస్తోంది. ఇలా వచ్చే ఆదాయంలో అటవీ ప్రాంతాల రక్షణకు, ప్లాస్టిక్‌ను తొలగించేందుకు, వన్యప్రాణుల రక్షణకు అటవీ శాఖ వినియోగిస్తోంది. అయితే వివిధ వర్గాల నుంచి విజ్ఞప్తి మేరకు జాతర ముగిసే దాకా ఈ ఫీజు వసూలు నిలిపివేస్తున్నారు. జాతరకు వచ్చే భక్తులు అటవీ ప్రాంతాన్ని వీలైనంత పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అటవీశాఖ కోరింది.

## టిఎస్ఆర్టిసీలో పురుషుల ప్రయాణానికి కీలక నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత బస్సు ప్రయాణ పథకానికి పెద్ద ఎత్తున ఆదరణ లభించిన విషయం తెలిసిందే. మహిళలకు అందిస్తోన్న ఈ ఉచిత బస్సు ప్రయాణం కారణంగా బస్సుల్లో ఒక్కసారిగా రద్దీ పెరిగిపోయింది. దీంతో పురుషులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాలు అడపాదడపా చోటు చేసుకుంటున్నాయి. బస్సుల్లో రద్దీ కారణంగా గొడవలు జరుగుతోన్న సంఘటనలకు సంబంధించిన వీడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే పురుషులకు ప్రత్యేక బస్సులు నడపాలనే డిమాండ్ వస్తోంది. అయితే తొలిసారిగా ఆర్టీసీ అధికారులు ఈ దిశగా అడుగు వేశారు. ఇందులో భాగంగానే హైదరాబాద్‌లో పురుషుల కోసం ప్రత్యేక బస్సు సర్వీసును గురువారం ప్రారంభించారు. రద్దీ సమయాల్లో ఆర్టీసీ ఉపయోగించే యువకుల రద్దీని దృష్టిలో పెట్టుకొని పురుషుల కోసం ప్రత్యేక బస్సు సర్వీసును ప్రారంభించింది. కాలేజీలకు వెళ్లే వారిని దృష్టిలో పెట్టుకొని ఇబ్రహీంపట్నం-ఎల్‌బి నగర్ రూట్‌లో మొదటి పురుషుల ప్రత్యేక సేవను బస్సును ప్రారంభించింది. ఈ మార్గంలో ఎక్కువ సంఖ్యలో ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్న నేపథ్యంలో ఈ ప్రత్యేక బస్సును నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి బస్సు ఉదయం 8.30 గంటలకు ప్రారంభమవుతుంది, సాయంత్రం చివరిగా బస్సు 4.30 గంటలకు తిరిగి మార్గంలో వెళ్తుంది. ఇదిలా ఉంటే తెలంగాణలో మహాలక్ష్మి పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చిన తర్వాత మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. పథకం ప్రారంభం తర్వాత హైదరాబాద్‌లో సుమారు 31 శాతం మహిళలు హైదరాబాద్‌లో ప్రయాణానికి ఆర్టీసీ బస్సులను ఉపయోగిస్తున్నారని అధికారులు చెబుతున్నారు. ఇక రోజువారీ ప్రయాణానికి ఆర్టీసీ బస్సులను ఉపయోగిస్తున్న మహిళల శాతం 52 నుంచి 81 శాతానికి పెరిగిందని, ఓ సర్వేలో తేలింది.

## జీడీపీ రేటు పెరుగుతుంటే తలసరి ఆదాయం అంతగా పెరుగడంలేదేందుకు

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ పై కాంగ్రెస్, మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి పి చిదంబరం స్పందించారు. కాంగ్రెస్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ, గౌరవానికి సంబంధించిన బ్యాడ్జ్ కాదని అన్నారు. చైనా జీడీపీ మన జీడీపీ కంటే ఐదున్నర రెట్లు ఎక్కువ ఉందని, చైనాతో సరిపోలడానికి 3 శాతమే చెప్పాలని అన్నారు. మనం వారితో పోల్చుకోవడానికి మన వార్షిక వృద్ధిరేటు 15 శాతం వృద్ధి చెందాలి. కాబట్టి జీడీపీ పెరుగుదల గురించి బీజేపీ మాట్లాడొద్దని, తలసరి ఆదాయ వృద్ధి గురించి మాట్లాడాలని అన్నారు. జీడీపీ ఇంత ఎక్కువ రేటుతో పెరుగుతుంటే, మరి తలసరి ఆదాయం సగానికి ఎందుకు పెరుగుతోందని ప్రశ్నించారు. జీడీపీ 7 శాతం పెరుగుతే, తలసరి ఆదాయం మాత్రం 2 లేదా 3 శాతం మాత్రమే పెరుగుతోంది. అది ఎందుకో దయచేసి ఆర్థిక మంత్రిని ప్రశ్నించాలని అన్నాడు. మొత్తం జీడీపీ దాదాపు 7 శాతం వద్ద పెరుగుతుంటే, మరి అదే స్థాయిలో తలసరి ఆదాయం ఎందుకు పెరగడం లేదో వివరించాలని అన్నారు.

## ఫిబ్రవరి 8న సెలవు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం




హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 8న సెలవు ప్రకటించింది. ముస్లింల షబ్-ఎ-మెరాజ్ పండుగ సందర్భంగా తెలంగాణ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన క్యాలెండర్‌లో ఫిబ్రవరి 8వ తేదీని షబ్-ఎ-మెరాజ్‌కు సెలవు దినంగా ప్రకటించింది. అయితే దీనిని ఇప్పుడు సాధారణ సెలవుగా మార్చింది. షబ్-ఎ-మెరాజ్ ముస్లింలు పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఆ రోజు మసీదులను దీపాలతో అలంకరిస్తారు. రాత్రంతా జాగారం చేసి ప్రార్థనలు చేస్తారు. దీంతో ఫిబ్రవరి 8న సాధారణ సెలవు దినంగా ప్రకటన విడుదల కావడంతో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలను ఆ రోజు మూసి వేస్తారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# వైద్య, విద్యలకు నిధులు పెరిగేనా?

మన దేశ అభ్యున్నతికి అత్యంత కీలకమైన విద్య, ఆరోగ్య రంగాలకు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు తగ్గిస్తూ రావడం శోచనీయమని ఆయా రంగాల నిపుణులు భావిస్తున్నారు. దేశ ప్రజలందరికీ రూ. 10 లక్షల ఆరోగ్య బీమా కల్పించే ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రకటించిన ప్రధాని మోడీ ఆ పథకాన్ని దేశ వ్యాప్తంగా అమలులోకి తెచ్చి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాల్సిన తరుణంలో ఇలా బడ్జెట్‌లో నిధుల కేటాయింపు తగ్గించడం సరికాదని ఆరోగ్య రంగ నిపుణులు అంటున్నారు. మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన 2019-20 ఆర్థిక సంవత్సరంలో విద్యారంగానికి 2.4 శాతం నిధులు కేటాయించారు. కానీ ఆ తర్వాత 2020-2021, 2023-24 లలో విద్యా రంగానికి కేటాయింపులు 2% కంటే తక్కువే కావడం గమనార్హం. 2019- 20 ఆర్థిక సంవత్సరంలో విద్యా రంగానికి 3.3% నిధులు కేటాయించారు. కానీ ఆ తర్వాత 2021 -22లో ఆ కేటాయింపులను 2.2 శాతానికి, 2023 -24లో 2.5 శాతానికి తగ్గించినట్లు సవరించిన బడ్జెట్ అంచనాలను బట్టి తెలుస్తున్నది. 142 కోట్ల జనాభా గల సువిశాల భారత్ ప్రజారోగ్య పరిరక్షణకు ఈ నిధులు ఏ మూలకూ చాలవనేది సుస్పష్టం. ఆయుష్మాన్ భారత్ కింద బీమా మొత్తాన్ని రూ. 10 లక్షలకు పెంచడం హర్షణీయం. మన విద్యార్థులు, యువతను శాస్త్ర సాంకేతిక, మానవ విజ్ఞాన శాస్త్రాలలో నిష్ణాతులను చేసి అంతర్జాతీయం సామర్థ్యంలో మేటిగా నిలపాలంటే వారికి నాణ్యమైన విద్యనందించాలి. అందుకోసం విద్యపై చేసే వ్యయాన్ని భారీగా పెంచాలి. విద్యకు జిడిపిలో 6% ఖర్చు చేస్తేనే భావిభారత పౌరుల నైపుణ్యాలు పెరుగుతాయని, నూతన విద్యా విధానంలో స్పష్టంగా పేర్కొన్న ప్రభుత్వం ఆచరణలో ఇలా నిధులు తగ్గించడం సరికాదని విద్యారంగ నిపుణులు అంటున్నారు. అసంఘటిత కార్మికులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పింఛన్ల కోసం చేసే వ్యయాన్ని కూడా 2022 -23లో 9.7 శాతానికి, 2023-24లో 10 శాతానికి తగ్గించడం గమనార్హం. విద్య, ఆరోగ్యం వంటి సామాజిక సంక్షేమ పథకాలకు మోడీ ప్రభుత్వం ఇలా నిధులు తగ్గించడం విచారకరం. 1920-21 లో ఈ రంగాలకు 12 శాతం కేటాయింపులు ఉండేవి. తీసుకున్న రుణాలపై వడ్డీల చెల్లింపులు, ప్రజలకు ఆహారం, ఇంధనం, రైతులకు సబ్సిడీ ధరలకు ఎరువుల సరఫరాకు బడ్జెట్‌లో 3వ వంతు నిధుల కేటాయింపు ఉంటుంది. దేశ సరిహద్దుల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణకు మరో 12 శాతం నిధులను ఖర్చు చేయవలసి ఉన్నందున విద్య, వైద్య, సంక్షేమ రంగాలకు నిధుల కోత విధించక తప్పదని అంటున్నారు. యూరప్ దేశాలు కూడా 20వ శతాబ్దం ఆఖరి వరకు తమ దేశాల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణకు ఎక్కువ బడ్జెట్ మొత్తాలను ఖర్చు చేసేవి. కానీ అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు ఇటీవలి సంవత్సరాలలో విద్య, బాలల సంక్షేమం, అస్వస్థుల ఆరోగ్య రక్షణ, ఉద్యోగ విరమణ చేసిన వృద్ధులకు మెరుగైన సౌకర్యాల కల్పన, దుర్బల వర్గాలకు, ఇతరులకు సామాజిక సంక్షేమ పథకాల అమలుపై ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నాయని ఐఎంఎఫ్ పత్రిక వెల్లడించింది. విద్య, వైద్య రంగాలకు కేటాయింపులు తగ్గగా, మరోవంక కరోనా మహమ్మారి ప్రబలి 2020-21లో ఆహార సబ్సిడీల వ్యయం పెరిగింది. కరోనా ప్రబలిన తొలి ఏడాది బడ్జెట్‌లో 15.4% ఆరోగ్య సబ్సిడీల కోసం ఖర్చు చేశారు. అయితే ఆ తర్వాత వీటిని హేతుబద్ధం చేసి 2021- 22లో ఆ వ్యయాన్ని 7.2 శాతానికి, 2023-24 లో 4.38 శాతానికి తగ్గించారు. దేశంలో కరోనా ప్రబలడానికి ముందు 2019 -20లో బడ్జెట్‌లో 4.04 శాతం మొత్తాన్ని ఆహార సబ్సిడీగా ఖర్చు చేశారు. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో కూడా ఆహార సబ్సిడీ అంతే. అయితే గరీబ్ కళ్యాణ్ యోజనలో భాగంగా పేదలకు ఉచితంగా ఆహార ధాన్యాలు అందించే పథకాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం మరో ఐదేళ్లు పొడిగించి నందున 81 కోట్ల మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచిత బియ్యం, ఇతర ఆహార ధాన్యాల సరఫరా వ్యయం, సబ్సిడీ మొత్తం మరింత పెరగనుంది. వచ్చే ఐదేళ్లలో ఇందుకు రూ. 5 లక్షల కోట్లు ఖర్చు కాగలదని అంచనా. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రస్తుతం రైతులకు ఏటా 3 విడతలుగా రూ. 2 వేల వంతున 3 విడతలలో రూ. 6 వేలు వారి ఖాతాలకు కేంద్రం జమ చేస్తున్నది. ఈ సాయాన్ని కనీసం మరో రూ. 2 వేలు పెంచుతారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. రూ. 10 వేలు సాయంగా ఇవ్వాలని, వర్షాభావం వల్ల పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం పంపిణీ చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు తగ్గినా భారత్‌లో వినియోగదారులకు వంటగ్యాస్, డీజిల్, పెట్రోలు ధరలు తగ్గించనందున, బియ్యం, నూనెలు, పప్పుల ధరలు పెరిగి పేద, మధ్య తరగతి ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారు. వంట గ్యాస్ ధరలు భారీగా పెంచడాన్ని నిరసిస్తూ కర్నాటక ప్రజలు ముఖ్యంగా మహిళలు పువ్వు పార్టీని గద్దెదించిన సంగతి తెలిసిందే. తెలంగాణలో తామే అధికారానికి వస్తామని కమలనాథులు హూంకరించినా ప్రజలు ఆ అవకాశం ఇవ్వకుండా ఎనిమిది అసెంబ్లీ స్థానాలు మాత్రమే అనుగ్రహించారు. హిందీ రాష్ట్రాలలో కమలం వికసించినా దక్షిణ, తూర్పు రాష్ట్రాల ప్రజలు ఆ పార్టీపై ఆగ్రహంగానే ఉన్నారు. మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలలో మహిళలు, దళితులు, ఆదివాసీలను ఆకట్టుకుని తాయిలాలు ఇచ్చి ముందస్తు వ్యూహంతో మోడీ ఆకట్టుకున్నారు. హస్తం, తదితర లౌకిక పార్టీలు దీటైన ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేయడంలో విఫలమైనందున ప్రతిపక్షాలలో చీలికలు తెచ్చి, ఏకం కాకుండా కకావికలు చేసిన మోడీ మూడోసారి అధికారం తనదేననే ధీమాలో ఉన్నారు. ఇప్పుడు మహిళలను ఆకట్టుకోవడానికి వంటగ్యాస్ ధర రూ. 300 తగ్గిస్తామంటున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న సమర్పించే తాత్కాలిక బడ్జెట్‌లో కొంత వరకైనా ఊరట కలిగిస్తారని జనం ఆశాభావంతో ఉన్నారు. గత బడ్జెట్‌లో ప్రతి వైద్య కళాశాలకు అనుబంధంగా 157 నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని, మారుమూల ఆదివాసీ ప్రాంతాలలో రక్తహీనత వల్ల బలహీనంగా ఉన్న నిరుపేదలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బలవర్ధక ఆహారం అందిస్తామని గత బడ్జెట్‌లో ఇచ్చిన హామీలు ఇంకా పూర్తిగా అమలు కాలేదు. కరోనా సాకుతో వయో వృద్ధులు, మహిళలు, జర్నలిస్టులకు రైలు ప్రయాణాలకు మునుపటి ప్రభుత్వాలు ఇచ్చిన రాయితీలు రద్దు చేసిన ఘనత మోడీక్స్ ప్రభుత్వానిది.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే ఖబర్దార్

- పార్టీకి పనిచేసిన ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టి చూసుకుంటా
- పాతవి మర్చిపోయి ప్రవర్తిస్తున్నారు కొందరు సన్యాసులు
- ఆర్టీసీ బస్సు నుంచి బెంజ్ కార్ వరకు ఏం చేసి సంపాదించారు
- భార్యల మెడలో నగలు అమ్మి అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్ లు
- బిల్లులు చెల్లించని మీరు సర్పంచుల బాగు గురించి మాట్లాడడం హాస్యాస్పదం
- ప్రజా కృతజ్ఞత సభలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



పెబ్బేరు, ఫిబ్రవరి 01(తీన్మార్ న్యూస్): తనను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు పనిచేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటానని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి పట్టణంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్లో ఏర్పాటుచేసిన ప్రజా కృతజ్ఞత సభలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మల్లు రవి రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేనరెడ్డిలు పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరఫున తాను ఎన్నికల బరిలో ఉన్న సమయంలో కొన్ని గ్రామాలకు పోలేకపోయినా కొందరి కార్యకర్తలను కలవలేకపోయినా వారు గొప్ప మనసుతో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సర్పంచుల బాగోగులను పట్టించుకోని ప్రభుత్వం నేడు సర్పంచుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఆయన విమర్శించారు. మొన్నటిదాకా స్థానికంగా మంత్రిగా కొనసాగిన వ్యక్తికి ప్లానింగ్ బోర్డ్ కమిషన్ వైస్ చైర్మన్ పదవి పొందిన నాడు తిరుపతికి వెళ్లేందుకు దారి ఖర్చులకు సహాయం చేసింది నేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆర్టిసి బస్సులో ప్రయాణం చేసే వ్యక్తి నేడు ఎన్ని కబ్జాలకు పాల్పడితే నేడు బెంజ్ కార్లో తిరుగుతున్నాడో ప్రజలకు చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే మేము అంతకు రెండింతలు మాట్లాడాల్సి వస్తుందని మీరు గుండు సూదితో గుచ్చితే మేము గడ్డపారతో కుచేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అధికారంలో లేని నాడే మీ తాటాకు చప్పుల్లకు భయపడలేదని నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని మర్చిపోకూ దదన్నారు. రానున్న కాలంలో తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయడం ఖాయమని రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గంలో మేఘారెడ్డి అదే పనిలో ఉంటారని ఆయన హెచ్చరించారు. సమవుజ్జి కాదన్న నాయకుడు నేడు ఓటమిపాలై విశ్రాంతి తీసుకుంటున్నాడని సమవుజ్జి నేడు ఎవరికి లేదని ఆయన ఎద్దేవ చేశారు. మొన్నీ మధ్య కొత్తగా బీఆర్ఎస్ లో చేరిన నాయకుడు ఒకసారి పునరాలోచించుకోవాలని తాను రాజకీయాల్లో ఉన్న నాడు ఎన్ని రకాలుగా ఆర్థిక సహాయం పొందాడో ఆలోచించుకొని మాట్లాడాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో తనను గెలిపించేందుకు ఏ విధంగా పనిచేశారో రానున్న ఎంపీ ఎన్నికల్లో అంతకుమించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లు రవిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు సర్పంచ్లు ఎంపీటీసీలు మల్లు రవికే ఎంపీ టికెట్టు కేటాయించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ బరిలో తానే ఉంటానని ఎంపీ పదవికి అడ్డొస్తుందని భావిస్తే అధికార ప్రతినిధి బాధ్యతలకు రాజీనామా చేస్తారని ఆయన అన్నారు. పార్లమెంట్ కు పోటీ చేసేందుకు అప్లై చేశానని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో నిలిచిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిని నియోజకవర్గ ప్రజలు ఛాలెంజ్ గా తీసుకొని గెలిపించడం హర్షించదగిన విషయమని ఆయన పేర్కొన్నారు. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని పోలీసులతో కేసులు పెట్టించి బీఆర్ఎస్ నాయకులు మరి ఇబ్బందులకు గురి చేశారని ఆయన పేర్కొన్నారు. పోరాటానికి రేవంత్



రెడ్డి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి అవ్వడం అందరికీ శుభ సూచకమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, సీఎం లాంటి పదవులు ఎక్కడి నుంచో రావని ప్రజలు ఆశీర్వాదంతోనే ఇలాంటి పదవులు పొందుతామని ఆయన పేర్కొన్నారు. గత పదెళ్ళ బిఆర్ఎస్ పాలనలో ప్రజా భవన్ చుట్టూ కంచ నిర్మించి ప్రజలకు ప్రభుత్వ పాలనకు దూరం చేశారని నేడు అలాంటి ఇబ్బంది ఏమి లేకుండా కంచెను తొలగించి సమస్యలను తెలుసుకుంటున్న ఏకై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన వ్యాఖ్యానించారు. రాజ్యాంగం మార్చాలని చెప్పిన కేసీఆర్ నేడు రాజకీయాలకు దూరమవుతున్నాడని ఆయన విమర్శించారు. నాడు కెసిఆర్ ప్రభుత్వంలో ప్రజాభవన్ కు ఎవరు వచ్చేవారు కాదని నేడు ప్రజాభవన్ ప్రతిరోజూ ఒక జాతర మాదిరి ఉంటుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రితో పాటు వారి సమస్యకు సంబంధించిన అందరు మంత్రులను అధికారులను కలిసి సమస్యలు పరిష్కరించుకుంటున్నారని ఆయన అన్నారు. తనను ఎంపీగా గెలిపించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభివృద్ధికి తను ఎల్లవేళలా సహకరిస్తానని ఆయన సూచించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిల పనిచేసి కాంగ్రెస్ పార్టీని ఢిల్లీలో జెండా ఎగరవేసే చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన సంఘం నాయకులు శివసేన రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ క్యాడర్ బాగా పనిచేస్తుందని ఆయన అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పథకాలు మొట్టమొదటగా కాంగ్రెస్ కార్యకర్తలకు అందుతాయని తదనంతరం అర్హులైన వారందరికీ పథకాలను జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఎంపీ ఎలక్షన్లో మల్లు రవిని గెలిపించాలని బీఆర్ఎస్ బిజెపి ఒకటేనని ఎవరికి ఓటు వేసినా ఫలితం ఉండదని ఆయన అన్నారు. రాబోయే రాబోయే ఎన్నికల్లో అస్సాంలో కాంగ్రెస్ పార్టీని విజయం సాధిస్తుందన్నారు. శ్రీరాముడు కేవలం బిజెపి పార్టీకే కాదని భారత దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆరాధ్య దైవం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, ఎక్స్ జడ్పీటీసీలు, ఎంపిటీసీలు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరబోతున్న వనపర్తి ప్రజల చిరకాల ఆకాంక్ష

- గద్వాల నుంచి వనపర్తి మీదుగా రైల్వే లైన్ సర్వే క్లియర్
- ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి



దేవరకద్ర ప్రతినిధి ఫిబ్రవరి 01(తీన్మార్ న్యూస్): వనపర్తి ప్రజల చిరకాల కోరిక గద్వాల్ టు మాచర్ల రైల్వేలైను గద్వాల నుంచి వనపర్తి మీదుగా డోర్నకల్ వరకు రైల్వే లైన్ సర్వే క్లియర్ అయిందని ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి తెలిపారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి ప్రజల చిరకాల కోరిక గద్వాల్ టు మాచర్ల రైల్వేలైను గద్వాల్ నుంచి ఆరేపల్లి కడుకుంట్ల వనపర్తి గోపాల్ పేట్ నాగర్ కర్నూల్ కల్వకుర్తి దేవరకొండ మీదుగా డోర్నకల్ వరకు 296 కిలోమీటర్లు భూమి సర్వే పూర్తయిందని అన్నారు. అదేవిధంగా కల్వకుర్తి నుంచి మాచర్ల వరకు 192 కిలోమీటర్ల రైల్వే లైను మన వనపర్తి నియోజకవర్గ చిరకాల వాంఛ నేరవేరడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి కి రిప్రజెంటేషన్ త్వరలోనే ఇవ్వబోతున్నారు. కావున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి పైన ఉన్న మక్కువతో ఈ యొక్క రైల్వే లైన్ కు కృషి చేస్తున్నందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. సర్వే నిర్వహించిన రైల్వే అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ పిసిసి డెలికేటెడ్ శంకర్ ప్రసాద్ మాజీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, పిసిసి సభ్యులు కిరణ్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిలే రాములు, ఐ సత్య రెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు అత్తరు, ఫిషర్మెన్ కమిటీ చైర్మన్ నందిమల్ల యాదయ్య, చీర్ల జనార్ధన్, కౌన్సిలర్ పద్మ పరశురాం, దాసరాజు భాస్కర్, బాబా అబ్దుల్లా, రాగి అక్షయ్, వెంకటేశ్వర్ రెడ్డి, ధర్మారెడ్డి, వేణయ్య చారి, ధ్యారా పోగు విజయ్, దివ్యాంగుల



జిల్లా అధ్యక్షుడు గంజాయి రమేష్, ఎసి సేల్ కొంకి వెంకటేష్, ఎస్టీ సేల్ రాష్ట్ర కార్యదర్శి దేవిజా నాయక్, రాగి వేణు సేవాదళ్, జిల్లా అధ్యక్షులు జానకి రాములు, మండల అధ్యక్షులు నారాయణ, విజయవర్ధన్ రెడ్డి, పెంటయ్య యాదవ్, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్, ఎండి బాబా, ఏఐపిసీ కోఆర్డినేటర్ నాగార్జున, జానంపేట నాగరాజు, మెంటపల్లి ధర్మారెడ్డి నాగిరెడ్డి, చిట్టెమ్మ, జయమ్మ, మసికొండ మహేష్, 21వ వార్డు అధ్యక్షులు డి.విజయబాబు, డి.శివశంకర్, డి.శివ, అబ్దుల్లా, నందిమల్ల సందీప్, యాదవ్, క్యామ బాల్రాజ్, వాసా నాగేశ్వర్, ప్రభాకర్ రెడ్డి, గట్టు మన్యం, శ్రీనివాసులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ ఎం.దేవన్న యాదవ్, చంద్రశేఖర్, గట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విప్లవంతోనే మహిళలకు సంపూర్ణ స్వేచ్ఛ

- భారత ప్రగతిశీల మహిళా సంఘం (ఐ పీ ఓ డబ్ల్యు ) ఏర్పాటు




జవహర్ నగర్, ఫిబ్రవరి 01(తీన్మార్ న్యూస్): ప్రజాస్వామ్య విప్లవంతోనే మహిళలకు సంపూర్ణ స్వేచ్ఛ లభిస్తుందని బానిస సమాజంలో మహిళలను నెట్టు వేసే కుట్రలకు వ్యతిరేకంగా శ్రామిక మహిళ లోకం సంఘటితంగా ఉద్యమించాలి. సిపిఐ(ఎం ఎల్) చంద్ర పుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు. అఖిల భారత విప్లవ మహిళా సంఘం సంపంగి పద్మ అధ్యక్షతన జవహర్ నగర్ కార్పొరేషన్ నిర్వహించిన సమావేశంలో మేడ్చల్ లోని మూడు విప్లవ మహిళా సంఘాలు గురువారం ఏకమయ్యాయి. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్లేపల్లి ప్రభాకర్ హాజరై దేశంలో కార్పొరేట్ శక్తులు మతం ముసుగులో చేస్తున్న భయంకరమైన కుట్రను తిప్పి కొట్టేందుకు ఈ మూడు విప్లవ మహిళా సంఘాలు ఐక్యం కావడం ఎంతో అభినందనీయం అని సంతోషం వ్యక్తం చేశారు. మహిళలపై వివక్షతను, లైంగిక వేధింపులను వ్యతిరేకంగా మహిళలను సంఘటిత పరిచి అభ్యుదయం వైపు ఉద్యమించాలని ఆయన పేర్కొన్నారు.

స్త్రీలను గౌరవించడం మన దేశ సంప్రదాయమని, యాత్ర నార్యాస్తు పూజ్యంతే - రమంతే తంత్ర దేవత ఎక్కడ స్త్రీలు పూజింప బడతారో అక్కడ దేవతలు నిలుస్తారు, మనువాద బ్రాహ్మణీయ చర్యలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ 3 విప్లవ సంఘాలు కలిసి ఇండియన్ ప్రోగ్రెసివ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఉమెన్స్( భారత ప్రగతిశీల మహిళా సంఘం) గా కొనసాగుతుందని విలీన ప్రకటన చేశారు. పి ఓ డబ్ల్యు (విముక్తి) పుణ్యవతి పి ఓ డబ్ల్యు ( స్త్రీ విముక్తి రామచంద్రన్ ) బి పావని అఖిల భారత విప్లవ మహిళా సంఘం సంపంగి పద్మ ఈ మూడు సంఘాలు ఐక్యమయ్యాయి. ఈ కార్యక్రమానికి షేక్షావలి, చిట్టిబాబు, రషీద్, సుధాకర్, పిడబ్ల్యుఓ మహిళా సంఘాలు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# యాదాద్రి సేవలో రాజపేట ఆర్యవైశ్యులు



రాజపేట, ఫిబ్రవరి 01(తీన్మార్ న్యూస్): రాజపేట ఆర్య వైశ్యులు గురువారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానాలయంలో మూలవరులను దర్శించుకున్నారు. అర్చకులు అష్టోత్తర పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, యువజన విభాగమ అధ్యక్షులు నంగునూరు రాజు, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం కోశాధికారి గంగిశెట్టి రాజు, రాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, బెజగం శ్రీనివాసులు, నాళ్ల శేఖర్ తదితరులున్నారు. అనంతరం అనుబంధ ఆలయమైన శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# నిలిపివేసిన పనులను పునప్రారంభం కోసం అనుమతులు ఇవ్వాలి

**- త్వరలో పనుల ప్రారంభానికి కృషి చేస్తా**
**- మంత్రి పొన్నం ప్రభాకర్ అభివృద్ధి కి హామీ**



రాజన్న సిరిసిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 01(తీన్మార్ న్యూస్): సిరిసిల్లా మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సిరిసిల్ల అభివృద్ధిలో భాగంగా విలీన గ్రామాలను పట్టణానికి కలుపుతూ లింక్ రోడ్ల ఏర్పాటు, వివిధ జంక్షన్ అభివృద్ధి, మురికి కాలువల నిర్మాణం వంటి మొదలగు మౌలిక వసతులు ప్రజలకు కల్పించడం కోసం 40 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులను కేటాయించగా అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తిచేసుకుని పనులు చేపట్టే దశలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ అభివృద్ధి పనులు నిలిపివేయబడినవి కాబట్టి ఇట్టి సమస్యను ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రజా సంక్షేమం దృష్ట్యా ఇట్టి అభివృద్ధి పనులు చేపట్టేలా అనుమతులు ఇప్పించాల్సిందిగా కోరగా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.



అదేవిధంగా ఈ పాలకవర్గం ఏర్పాటై నాలుగు సంవత్సరాలు గడిచాయని మిగిలిన ఈ చివరి సంవత్సరకాలం కూడా ప్రజలకు మెరుగైన పురపాలక సంఘ సేవలు అందిస్తూ రాష్ట్రంలో ఆదర్శవంతమైన పురపాలక సంఘంగా సిరిసిల్ల ఎప్పటికీ నిలిచి ఉండేలా పాలకవర్గ సభ్యులందరం సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే సాగర్ ఎస్సీ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయండి

**- సిపిఎం మండల కార్యదర్శి పాలకవీడు కండగట్ల అనంత ప్రకాష్**



పాలకవీడు, జనవరి 01(తీన్మార్ న్యూస్): పాలకవీడు రైతుల ఆందోళన ఫలితంగా సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసిన ప్రభుత్వం నేరుగా ఖమ్మం జిల్లా ప్రజల తాగునీటి అవసరాల కోసం నేరుగా పాలేరు రిజర్వాయర్ నింపడానికి తీసుకువెళ్లటం అన్యాయమని రిజర్వాయర్ నింపడంతో పాటు సాగర్ ఎడమ కాలువ కింద ఆయకట్టు రైతాంగం బోర్లు బావులను ఆధారం చేసుకుని వరి పంట వేలాది మంది రైతులు వేసినారని పెద్ద ఎత్తున రైతులు ఖర్చుపెట్టి వరి వేస్తే భూగర్భ జలాలు అడుగంటి బోర్లు బావులు ఎండిపోయి వేసిన వరి పంటలు ఎండిపోయే ప్రమాదశలో ఉన్నాయని కావున సాగర్ ఎడమ కాలువ కింద ఉన్న చెరువులు కుంటలు నింపటానికి నీటిని విడుదల చేయాలని సిపిఎం పార్టీ పాలకవీడు మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ డిమాండ్ చేశారు. గురువారం పాలకవీడు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యంగా హుజూర్నగర్ నియోజకవర్గం లోని సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు రైతాంగం పెద్ద ఎత్తున వరి పంటను వేశారని వాటిని కాపాడటం కోసం ఎడమ కాల ద్వారా హుజూర్నగర్ నియోజకవర్గం లోని వివిధ మేజర్ల ద్వారా నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపి వేసిన పంటలు కాపాడాలని సిపిఎం పార్టీ నాయకత్వం భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారికి సిపిఎం పార్టీ బృందం విజ్ఞప్తి చేసిందని ఆయన గుర్తు చేశారు. కానీ ప్రభుత్వం పెడచెవిన పెట్టి ముందుగా ఖమ్మం జిల్లా మంచినీటి అవసరాల కోసం పాలేరు రిజర్వాయర్కు నీటిని పంపడం అన్యాయమని వారి నీటి అవసరాలు తీరుస్తూనే నియోజకవర్గంలోని అన్ని మేజర్లకు సాగర్ నీటిని విడుదల చేసి హుజూర్నగర్ నియోజకవర్గంలోని ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని స్థానిక ఎమ్మెల్యే నీటిపారుదల శాఖ మంత్రి అయిన ఉత్తంకుమార్ రెడ్డి రైతుల గోసను ఆలకించి ఇప్పటికైనా పంటలను కాపాడటానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సాగర్ నీటి ద్వారా చెరువులను కుంటలను నింపడం ద్వారా భూగర్భ జలాలు అందుబాటులోకి వచ్చి రైతులు వేసిన పంట పొలాలు కాపాడబడతాయని కావున సాగర్ నీటి ద్వారా చెరువులు కుంటలు నింపి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో సాగర్లోని ఎస్ ఈ కార్యాలయాన్ని రేపు అనగా రెండవ తేదీన కార్యాలయం ముట్టడికి సిపిఎం పార్టీ పిలుపునిచ్చిందని ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, సిపిఎం పార్టీ రైతు సంఘం నాయకులు ఎర్రెడ్ల మల్లారెడ్డి, ఆర్లపూడి వీరభద్రం, దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# నుతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన కొణతం చిన వెంకట రెడ్డి



నేరేడుచర్ల, ఫిబ్రవరి 01(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పృధ్వి తెలుగు దిన పత్రిక నుతన సంవత్సర 2024 క్యాలెండర్ ను నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన వెంకట రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొణతం చిన వెంకట రెడ్డి మాట్లాడుతు నిజాన్ని నిర్భయంగా వెలుగులోకి తెచ్చి చుపించగలిగే సత్తా పత్రికలకు మాత్రమే ఉందన్నారు. మండలంలోని పత్రిక విలేకరులకు ఇల్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో కె.సి.ఆర్ విలేకరులకు తీవ్ర అన్యాయం చేశారని మా ప్రభుత్వం తరుపున విలేకరలకు న్యాయం చేస్తామని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పృధ్వి పత్రిక హుజుర్ నగర్ నియెజకవర్గ ఇంచార్జి వుట్కూరి సైదులు(భార్గవ్ సైదులు) కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లంశెట్ల లచ్చయ్య, కౌన్సిలర్ బచ్చులక్ష్మరి ప్రకాష్, మండల నాయకులు వీరమాచనేని కృష్ణయ్య, వల్లంశెట్ల కృష్ణయ్య, మచ్చ శ్రీను, పెండెం హరిబాబు, సిద్దపంగ ఆర్కే, పెంచికల్ దిన్న గ్రామ శాఖా అధ్యక్షులు పెరుగు నాగరాజు, గ్రామశాఖ నాయకులు మచ్చ శ్రీను, గంట సైదులు, పారుపల్లి శ్రీనువాస్, కట్ట సుధాకర్, సిద్దపంగ సైదులు, నాయిని సైదులు, యడవల్లి వెంకట నర్సు, మరియు బారి సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఇది బిజెపి వీడ్కోలు బడ్జెట్

**- సిపిఐ నాయుడు వ్యాఖ్య**



నేరేడుచర్ల, ఫిబ్రవరి 01(తీన్మార్ న్యూస్): నేడు పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ బిజెపి ప్రభుత్వ వీడ్కోలు బడ్జెట్లో ఉందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఎద్దేవా చేశారు. గురువారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజాభవన్ నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో(రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తయారుచేసిన ఎన్నికల బడ్జెట్ గా ఉ ందని, ఈ బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ గా ఉన్నదని, నిర్మల సీతారామన్ ప్రసంగం అధ్యంతం స్వీయ పొగడ్తలకే పరిమితం మయ్యారని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో మొండి చేయి చూపారని ఆయన విమర్శించారు. దేశవ్యాప్తంగా వెనుకబడ్డ 150 జిల్లాలకు ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం రూ.50000 కోట్లు రూపాయల సహాయ కింద అందించే సాంప్రదాయం గతంలో ఉండేదని అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన 9 జిల్లాలకు ప్రతి సంవత్సరం 50 వేల కోట రూపాయలు వస్తుండేవని కానీ గత ఏడు సంవత్సరాలుగా కేంద్రం నుంచి తెలంగాణకు ఒక రూపాయి కూడా సహాయం అందించడం లేదని, ఇది తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం కక్షపూరిత ధోరణిగా కనిపిస్తుందని, ఈ అంశంపై రాష్ట్ర బిజెపి నేతలు రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు మౌనం విడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి ఒరిగింది ఏమీ లేదని తెలంగాణ రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమను చూపిస్తున్న బిజెపికి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగు గు ణపాఠం చెప్పాలని, గతంలోబిజెపి గెలుచుకున్న నాలుగు లోక్ సభ స్థానాల్లో కూడా ప్రజలు ఓటమి రుచి చూపించాలని, తద్వారా బిజెపికి తెలంగాణ ప్రజల ఐక్యతను తెలంగాణ ప్రజల పటి మను చవిచూపించాలని ఆయన కోరారు.

# ఉత్కంఠభరితంగా రక్షకభటుల క్రికెట్ పోటీలు

**- ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన డిజి బ్రేవ్ సోల్జర్స్**
**- బహుమతులు ప్రధానం చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**




రాజన్న సిరిసిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 01(తీన్మార్ న్యూస్): రాజన్న సిరిసిల్లా జిల్లా కేంద్రంలోని కాలేజి గ్రౌండ్ లో రక్షక భటుల క్రికెట్ పోటీలు గత మూడు రోజులుగా జరిగాయి నిరంతరం విధి నిర్వహణలో బిజీగా ఉండే అధికారులు, సిబ్బందిలో క్రీడలు ఉల్లాసాన్ని ఉత్సాహన్ని నింపేల మూడు రోజుల పాటు హెూరాహెూరిగా సాగిన సిరిసిల్ల పోలీస్ ప్రీమియం క్రికెట్ లీగ్. గురువారం రోజున స్థానిక కళాశాల మైదానంలో డిజి బ్రేవ్ సోల్జియర్స్, సిరిసిల్ల స్ట్రైకర్స్ కి మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ కి ముక్య అతిధిగా హాజరైన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్. ఆసక్తికరంగా ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన డిజి బ్రేవ్ సోల్జియర్స్ టీమ్ సిరిసిల్ల స్ట్రైకర్స్ జట్టు పై



విజయం సాధించింది. డిగి బ్రేవ్ సోల్జియర్స్ టీమ్ నిర్ణిత 12 ఓవర్లలో 74 పరుగులు చేసి అల్ ఔట్ కాగా సిరిసిల్ల స్ట్రైకర్స్ టీమ్ 12 ఓవర్లలో 74 పరుగులు చేయగా మ్యాచ్ డ్రా గా ముగిసింది. అనంతరం సూపర్ ఓవర్ లో డిజి బ్రేవ్ సోల్జియర్స్ జట్టు 6 బంతుల్లో 14 పరుగులు చేయగా సిరిసిల్ల సోల్జియర్స్ టీమ్ కూడా 6 బంతుల్లో 14 పరుగులు చేసి డ్రా చేయగా టాస్ రూపంలో డిజి బ్రేవ్ సోల్జియర్స్ టీమ్ ను విజేతగా నిర్ణయించారు. జిల్లా ఎస్పీ గారు విన్నర్ టీమ్ సభ్యులను, రన్నర్ టీం సభ్యులను, మ్యాన్ ఆఫ్ ది సిరీస్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్మెన్, లను అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో సర్కిల్ వారిగా, ఆర్ హెడ్ క్వార్టర్, అన్ని విభాగాలు కలుపుకొని 08 టీములు సిరిసిల్ల పోలీస్ ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్నాయన్నారు. ఆటలో గెలుపోటములు సహజం అని గేమ్ స్పిరిట్ తో క్రీడలు అడలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం గురించి, మరియు శరీర ధృఢత్వం గురించి బాగా మేలు చేస్తాయని, సమయం దొరికినప్పుడల్లా సిబ్బంది, అధికారులు వ్యాయామం చేయాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. త్వరలో సిరిసిల్ల పోలీస్ ప్రీమియం లీగ్ సీజన్-01 నిర్వహించడం జరుగుతు న్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సి.ఐ లు రఘుపతి, అనిల్ కుమార్, శశిధర్ రెడ్డి, ఆర్ఐ లు మధుకర్, యాదగిరి, రమేష్, ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.



# అధికార అహంకారంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యవహారిస్తున్నారు

**- కంచర్ల శ్రీనివాస్ రెడ్డి**



రాజాపేట, ఫిబ్రవరి 01(తీన్మార్ న్యూస్):ఇటీవలే యాదాద్రి భువనగిరి జిల్లా, గూడూరులో జరిగిన అధికారిక కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిని ఉద్దేశపూర్వకముగా అధికార బలంతో వీధి రౌడీ లాగా ప్రవర్తిస్తూ వ్యక్తిగతంగా సందీప్ రెడ్డి ని దుర్భాషలాడడం మంచి పద్ధతి కాదని, మంత్రి కాగానే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని రాజపేట మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రాజాపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడారు. రైతుబంధు ఎప్పుడొస్తుందని అన్న వాళ్లను చెప్పుతో కొట్టాలని మంత్రి వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గమనిస్తున్నార న్నారు. ఇప్పటికైనా తన పద్ధతి మార్చుకొని బేషరతుగా జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డికి క్షమాపణకు కోరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సందిల భాస్కర్ గౌడ్, సట్టు తిరుమలేష, పల్లె సంతోష్ గౌడ్, ఎడ్ల రామచంద్రారెడ్డి, మోత్కుపల్లి నవీన్ కుమార్, బెడిదే వీరేశం, ఎర్ర గోకుల జశ్వంత్, కటకం స్వామి, బాల మల్లయ్య, బొంగొని ఉ ప్పలయ్య, రెడ్డబోయిన రాజు, గుంటి కృష్ణ, కోయ బాలరాజ్, మంత్రాల సుమన్, గణేష్, చిగుళ్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి సాయం చేసిన తోటి స్నేహితులు



రాజాపేట, ఫిబ్రవరి 01(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, రఘునాథపురం గ్రామానికి చెందిన కాసోజు శంకరాచారి ఇటీవల మృతిచెందగా గురువారం తోటి 1995 – 96 ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితులు పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. 80 మంది తోటి స్నేహితులు తలో చేయి వేసి రూ.1,20,000/- రూపాయలు పోగు చేశారు. మిత్రుడు కాసోజు శంకరాచారి కుటుంబాన్ని రాంపల్లిలో ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. మృతుని పిల్లలకు 60 వేల రూపాయల చొప్పున ఇద్దరికీ ఫిక్స్ డిపాజిట్ చేసి చెక్కులను అందజేశారు. తమ ఎస్ఎస్సి బ్యాచ్ ఒకే కుటుంబం సభ్యులుగా కొనసాగుతామని సుఖ, దుఃఖాలలో కలసి పాలుపంచు కుంటామని తెలిపారు. కాసోజు శంకరాచారి ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితుల ఐక్యత, దాతృత్వం పట్ల రఘునాథపురం అన్ని పార్టీల నాయకులు పెద్దలు యువకులు మహిళలు వారిని ప్రత్యేకంగా అభినందించారు. మార్గదర్శకంగా నిలిచారని కితాబిచ్చారు. చిన్నప్పుడు పాఠశాలలో కలసి చదువుకొని 27 సంవత్సరాలు కావస్తున్నా తోటి స్నేహితుడు ఆపదలో ఉండగా తమ వంతు తోచిన సహాయ సహకార అందించడం గొప్ప విషయం అన్నారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో గ్రామ ప్రజల రుణం తీర్చుకున్నా

**- రూ.2 కోట్లతో బెట్టే తండా అభివృద్ధి**
**- సర్పంచ్ మోతిలాల్**



పాలకవీడు, ఫిబ్రవరి 01(తీన్మార్ న్యూస్): పాలకవీడు మండలం బెట్టే తండా గిరిజన గ్రామాన్ని రూ. 2 కోట్ల తో అభివృద్ధి పరచి గ్రామ ప్రజల రుణం తీర్చుకున్నానని ఆ గ్రామ సర్పంచ్ మాలోతు మోతిలాల్ నాయక్ అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా సర్పంచ్ మోతిలాల్ తో పాటు వార్డు సభ్యులను గ్రామ ప్రజలు సన్మానించిన సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ గా ఎన్నికయ్యానన్నారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులివ్వకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. అయినప్పటికీ ప్రస్తుతం జిల్లా మంత్రిగా ఉన్న కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా పనిచేస్తున్న సమయంలో అందించిన తోడ్పాటుతో అభివృద్ధి సాధ్యపడిందన్నారు. గ్రామంలో 98శాతం సిసి రోడ్లు మురుగు కాలువలు నిర్మించానన్నారు. బెట్టేతండా లిఫ్ట్ నిర్మాణం కొరకు రూ.38 కోట్లు మంజూరుకి కృషి చేశానన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు చేర్చానన్నారు. మంత్రి ఉత్తమ్ సహకారంతో మంజూరైన నిధులతో గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని మంత్రి ఉత్తమ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రతి అభివృద్ధి పనికి సహకరించిన వార్డు సభ్యుల, గ్రామస్తుల సహకారం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బి.రామారావు, ఉప సర్పంచ్ లావుడ్యా శారద, గ్రామ కార్యదర్శి లక్ష్మీపార్వతి, వార్డు సభ్యులు బద్దు, సుధీర్, రవి, శారద, లక్ష్మీ, అరుణ, బాలాజీ, బుజ్జి, కిషన్, కృష్ణ, భారతి, సైదా, భరత్, శ్రీను, మంగ్య, హరి, బంగి, రమేష్, సైదులు, సందీప్, శివాజీ, హరి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిమినేడు కల్లుగీతా కార్మిక సంఘం ప్రమాణ స్వీకారం



చిట్యాల, ఫిబ్రవరి 01(తీన్మార్ న్యూస్): మండలంలోని వెలిమినేడు గ్రామంలో గురువారం కల్లుగీతా కార్మిక సంఘం ప్రమాణ స్వీకారం చేశారు. అధికారుల సమక్షంలో గీతా కార్మిక సంఘం అధ్యక్షులుగా నాతి వెంకట్రామయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా అంతటి స్వామి గౌడ్, కార్యదర్శిగా అంతటి అంజయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా కొంపల్లి వెంకటేష్ గౌడ్, మరియు డైరెక్టర్లుగా వీరమల్ల చంద్రయ్య గౌడ్, పబ్బు లింగస్వామి గౌడ్, నాతి కిష్టయ్య గౌడ్, చెరుకు లింగుస్వామి గౌడ్, మరియు లగ్గొని యాదగిరి గౌడ్, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సంక్షేమం

- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట
- గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర ప్రతినిధి, ఫిబ్రవరి 01(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంక్షేమంనికి పెద్దపీట వేసిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గం మదనాపురం మండలం దంతనూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులతో కలసి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. అనంతరం





సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ ల పదవీకాలం ముగిసిన సందర్భంగా వారిని సన్మానించి, గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు. తదనంతరం మదనపురం మండల కేంద్రంలో రజక సంఘం వారి కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి(జిఎంఆర్). ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబంలో మెరిసిన అణి ముత్యాలు



గరిడేపల్లి, ఫిబ్రవరి 01(తీన్మార్ న్యూస్): పోనుగోడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం బాధావత్ సోమ్లా నాయక్, సోని దంపతులకు ముగ్గురు సంతానం కలరు సోంలా తన స్వంత గ్రామం అయిన కాకార్వాయి నుంచి బతుకు దేరువు కోసం పోనుగోడు గ్రామానికి వలస వచ్చి జీతం చేసుకుంటూ కాయ కష్టం చేస్తూ తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించారు. వారు కుమారుడు శేఖర్ నాయక్ ని బీఎస్సీ నర్సింగ్ చదివించగా తన ప్రతిభతో ప్రభుత్వ నర్సింగ్ ఆఫీసర్ గా నిలోఫర్ లో ఉద్యోగం సంపాదించారు. తదనంతరం బదిలీపై సూర్యాపేట ఏరియా హాస్పటలో విధులు నిర్వహిసున్నారు. తాము పేద రికాన్ని అనుభవించం కాబట్టి తాము పేద ఇంటి అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలి అనే భావనతో త్రిపురారం కి చెందిన కృప ని వివాహం చేసుకున్నారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నర్సింగ్ ఆఫీసర్ ఫలితాల్లో కృప ఉద్యోగం సాధించింది. దీనితో పోనుగోడు గ్రామప్రజలు, వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఇబ్రహీంపట్నం లో కొత్తగా పురుషులకు మాత్రమే బస్సు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 01(తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మీ పథకాన్ని అమల్లోకి తెచ్చిన సంగతి తెలిసిందే. దీంతో మహిళా ప్రయాణికులు గణనీయంగా పెరిగారు. చాలా వరకు బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా ఉంటుండటంతో పురుషులు నిలబడి వెళ్లుతున్నారు. కొందరైతే డబ్బులు చెల్లించి టికెట్ కొన్న తాము నిలబడి వెళ్లాలా అంటూ ప్రశ్నలు కూడా వేశారు. ఈ తరుణంలో టీఎస్ఆర్టీసీ ఓ సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. ఇబ్రహీంపట్నం లో పురుషుల కోసమే స్పెషల్ బస్సు ప్రారంభించింది. అయితే,ఇది అన్ని రూట్‌లలో అందుబాటులో లేదు. ఒక్క ఇబ్రహీంపట్నం నుంచి ఎల్బీ నగర్ రూట్‌లోనే ఒకే ట్రిప్‌లో ఈ బస్సు అందుబాటులో ఉన్నది. ఈ రూట్‌లో ఆర్టీసీలో ప్రయాణించే యువకుల సంఖ్య భారీగా ఉండటంతో టీఎస్ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ రూట్‌లో కాలేజీలకు వెళ్లే యువత సంఖ్య ఎక్కువగా ఉన్నది. ముఖ్యంగా ఆ రష్ అవర్‌లో బస్సులో ప్రయాణికులు కిక్కిరిసిపోతున్నారు. ఈ రూట్‌లో పలు ఇంజినీరింగ్ కాలేజీలు ఉన్నాయని, కాబట్టి, ఆర్టీసీలో ప్రయాణించే యువత సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. ముఖ్యంగా ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతోనే ఈ బస్సును ప్రారంభించినట్టు వివరించారు. ప్రస్తుతానికైతే ఎల్బీనగర్ నుంచి ఇబ్రహీంపట్నం మధ్య ఒక బస్సు నడుస్తున్నదని వివరించారు. ఉదయం 8.30 గంటలకు ఈ 'పురుషులకు మాత్రమే' స్పెషల్ బస్సు స్టార్ట్ అవుతుంది. సాయంత్రం 4.30 గంటలకు రిటర్న్ అవుతుందని పీఆర్వో తెలిపారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆర్యవైశ్యుల సన్మానం

రాజపేట, ఫిబ్రవరి 01(తీన్మార్ న్యూస్): రాజాపేట పట్టణ ఆర్యవైశ్యులు గురువారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసి శాలువాతో సత్కరించారు. ఈనెల 14వ, తేదీన రాజపేటలోని మహిమాన్విత పురాతన కోరిన కోర్కెలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ వార్షికోత్సవం కు రావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, ఉపసర్పంచి మాజీ ఉపసర్పంచి బెజుగం రాజేశ్వర్, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, యువజన విభాగమ అధ్యక్షులు నంగునూరు రాజు, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం కోశాధికారి గంగిశెట్టి రాజు, రాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, మార్త జగదీశ్వర్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం శ్రీనివాసులు, నాళ్ల శేఖర్ తదితరులున్నారు. ఆలయ వార్షికోత్సవ పూజ కార్యక్రమానికి హాజరై




తన వంతు సహకారం అందిస్తానని బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు.

## రాయితీ పథకం.. సర్కారు బడులకు ఊతం



కొత్తగూడెం :విద్యుత్తు బిల్లులు ప్రభుత్వ పాఠశాలలకు భారంగా మారుతు న్నాయి. గతేడాది నుంచి 'మన ఊరు- మన బడి' పథకంలో భాగంగా విద్యాలయాలకు అదనంగా గాలిపంకాలు, ఎల్ఈడీ టీవీలు, దీపాలు సమకూరాయి. తద్వారా నెలవారీ విద్యుత్తు బిల్లులు అదేస్థాయిలో వస్తు న్నాయి. స్టేషనరీ, సుద్దముక్కలు, స్వాతంత్ర్య, గణతంత్ర వేడుకల ఏర్పాట్లు, విద్యుత్తు, ఇంటర్నెట్ బిల్లులు, చిన్నచిన్న మరమ్మతులు, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ, పారిశుద్ధ్యం తదితరాలకు పాఠశాల గ్రాంటు నిధులు వెచ్చించాలి. అధిక శాతం నిధులు విద్యుత్తు బిల్లులకే వెచ్చించాల్సి వస్తోంది. స్వచ్ఛ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 10 శాతం నిధులను చేతుల శుభ్రత కోసం సబ్బులు, లిక్విడ్, మరుగుదొడ్ల పరిశుభ్రతకు ఖర్చుచేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం 200లోపు యూనిట్ల వరకు ఉచితంగా సరఫరా చేయాలని యోచి స్తుండటం సర్కారు బడులకు కలిసొచ్చే అంశం. గృహ వినియోగం మీటర్లు కాకుండా సర్కారు బడులకు వ్యాపార సముదాయ మీటరు కనెక్షన్లు ఇస్తున్నారు. ప్రతి యూనిట్‌కు ఛార్జి రూ.8 చొప్పున వస్తోంది. 'మన ఊరు- మన బడి'కి ఎంపికైన ఉన్నత పాఠశాలల్లో మూడు డిజిటల్ ఎల్ఈడీ టీవీలతో పాటు ప్రతి తరగతి గదికి నాలుగు ఫ్యాన్లు, ఎల్ఈడీ లైట్లు అమర్చారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు నాలుగు ఫ్యాన్లు, నాలుగు దీపాలు సమకూరాయి. వీటితో పాటు కంప్యూటర్ ల్యాబ్‌లు వినియోగిస్తారు. కొన్నిచోట్ల విద్యుత్తు బిల్లుల చెల్లింపులకే పాఠశాల గ్రాంటు సరిపోతుందనే వాదనలున్నాయి. మిగతాచోట్ల నిధులు సరిపోక విద్యుత్తు బిల్లుల బకాయిలు పేరుకుపోతున్నాయి. విద్యార్థులు అధికంగా ఉన్నచోట ఒక్కో పాఠశాలకు నెలవారీగా రూ.9వేల వరకు బిల్లు వస్తోంది. విద్యుత్తు బిల్లుల చెలింపులు భారంగా మారటంతో సీఎం రేవంత్‌రెడ్డి 200 యూనిట్ల విద్యుత్తు వినియోగం రాయితీ పథకం ప్రభుత్వ పాఠశా లలకూ వర్తించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశిం చినట్లు తెలుస్తోంది. పాఠశాల గ్రాంటు విద్యుత్తు బిల్లులకే సరిపోతుంది. 'మన ఊరు- మన బడి'కి ఎంపికైన పాఠశాలల్లో విద్యుత్తు వినియోగం ఎక్కువ. రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల రాయితీ ఇస్తే ఎంతో ఉపయుక్తం.

## బయటి వారితో ఒప్పందం..
## స్థానికులకు ఉపాధి గండం!

మణుగూరు : సింగరేణి సంస్థ ఎంతోమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తోంది. ప్రైవేటు ఓబీ కంపెనీలతోపాటు, ఇతర పనుల్లో స్థానికు లకే 80 శాతం ఉపాధి కల్పించాలని సింగరేణి యాజమాన్యం ఆదేశించింది. తొలుత సింగరేణి పునరావాస గ్రామాలు, ప్రభావిత పల్లెలతో పాటు స్థానికంగా ఉన్న వారికి ప్రాధాన్యం కల్పించాలని గత నెలలో ఆదేశాలు జారీ చేసింది. అయితే సింగరేణి ఆదేశానుసారం స్థానికులకు ఉపాధి అవకాశం లభించేనా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓబీ పనులు, బొగ్గు ఉత్పత్తితోపాటు ఇతర పనులను అన్ని ఏరియాల్లో ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు, గుత్తేదారులు చేపడుతున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన కంపెనీలు సింగరేణిలో ఓబీ పనులు చేస్తున్నాయి. ఆ కంపెనీలు ఇతర ప్రాంతాలకు చెందిన వారిని తీసుకొచ్చి బొగ్గు గనుల్లో పనులను కేటాయిస్తున్నాయి. యాజమాన్యం ఆదేశానుసారం ప్రైవేటు కంపె నీలు, గుత్తేదారులు స్థానికులకు పని కల్పించటంలో నిర్లక్ష్యం చూపుతున్నాయి. మరోవైపు యాజమాన్యం నిర్ణయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే సింగరేణి యాజమాన్యం స్థానికంగా ఉండే స్కిల్డ్ వర్కర్లకూ ప్రాధాన్యం కల్పించాలని ఆదేశించిన నేపథ్యంలో ఓబీ కంపెనీల్లో స్థాని కులకు ఎక్కువ మందికి పని కల్పించాల్సి ఉంది. ఓబీ కంపెనీల్లో మినహా మిగిలిన వాటిలో స్థానికులు ఎక్కువ మంది పనులు చేస్తున్నారు. ఓబీ పనుల్లో కూడా స్థానికుల్ని ఎక్కువ మంది తీసుకునేలా



ఆదేశాలతో పాటు సదరు గుత్తేదారులపై యాజమాన్యం ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉంది. సింగరేణిలో ఉత్పత్తి అయ్యే బొగ్గు దేశంలోని చాలా రాష్ట్రాలకు తరలి వెళ్తుంది. ఒకప్పుడు బొగ్గు ఉత్పత్తి, ఓబీ వెలికితీతను సింగరేణే చేపట్టింది. కాలం మారుతున్న కొద్దీ సింగరేణి సంస్థ బొగ్గు, ఓబీ వెలికితీతను ప్రైవేటు కంపెనీలకు అప్పగించింది. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికుల సంఖ్య తగ్గి, ఒప్పంద కార్మికుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. 25 ఏళ్ల క్రితం సింగరేణి కార్మికుల సంఖ్య లక్షకుపైగా ఉండేది. ప్రస్తుతం కార్మికుల సంఖ్య 39,805కి పడిపోయింది. సింగరేణిలో 23,800 మంది ఒప్పంద కార్మికులుంటే అందులో8,000 మందికి పైగా ఓబీ వర్కర్లు పనిచేస్తున్నారు.

## ప్రజావసరాలు తీర్చే సేవకులం

### - మంత్రి పొంగులేటి

కూసుమంచి:ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలతోపాటు ప్రజావసరాలు తీర్చేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తాను సేవకుల్లా పనిచేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచిలోని పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. వందలాది మంది కార్యకర్తలు, అభిమానులతో ఏర్పాటు చేసిన సభలో పొంగులేటి మాట్లాడుతూ గ్రామసభల్లో అందిన దరఖాస్తుల క్రోడీకరణ జరుగుతోందని, అధికారులు ఈ నెలాఖరులోగా ఇంటింటికీ వచ్చి అయిదు పథకాల అర్హులను గుర్తిస్తారని చెప్పారు. ప్రజలు ఇందిరమ్మ రాజ్యం రావాలని కాంక్షించారని, ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో కాంగ్రెస్ కార్యకర్తల కష్టఫలితమే ఈ విజయమన్నారు. ఎన్నికల ప్రచారంలో జిల్లాకు వచ్చిన కేసీఆర్ తనను, తుమ్మలను లక్ష్యంగా చేసుకొని అనేక ఆరోపణలు, కించపర్చే వ్యాఖ్యలకు పూనుకున్నారని, జిల్లా ప్రజలు విజ్ఞత ప్రదర్శించి ఆయనకు గుణపాఠం చెప్పారన్నారు. గోదావరి జలాలతో ఉభయ జిల్లాల్లో పది లక్షల ఎకరాలు సస్యశ్యామలం చేయ టమే లక్ష్యమని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. లక్ష్యాన్ని ఐదేళ్ల పదవీ కాలం పూర్తయ్యేలోగా నెరవేర్చి తీరుతామన్నారు. వచ్చే ఖరీఫ్ వరకు వైరా, లంకాసాగర్‌కు నీళ్లందిస్తామని, సొరంగా మార్గం కాలువ తవ్వకం పనులు కాగానే పాలేరు జలాశయానికీ జలాలను చేరుస్తామన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, కన్న



కలలు తీర్చడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని తుమ్మల చెప్పారు. అధికారులు, నాయకత్వం నిజాయతీతో పనిచేసి పేదలకు ప్రయోజనాలు దక్కేలా చూడాలన్నారు. ప్రజలు కోరుకున్న రోజులు ఏడాది తిరక్కముందే వచ్చాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూకబ్జాలు, దౌర్జన్యం, దోపిడీలు లాంటి ఘటనలకు అందరం దూరంగా ఉందామని మంత్రి సూచించారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాయల నాగేశ్వరరావు, సాధు రమేశ్‌రెడ్డి, విజయాబాయి, చరణ్‌రెడ్డి, మట్టే గుర్వయ్య, స్వర్ణకుమారి, వినోద పాల్గొన్నారు. బొకేలు, శాలువాల బదులు ఆ ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇవ్వాలని పొంగులేటి సూచనతో కూసుమంచి సర్పంచి చెన్నా మోహన్, ఎంపీటీసీ సభ్యుడు ఉపేందర్, వర్తక సంఘం అధ్యక్షుడు చౌడవరపు కృష్ణారావు రూ.5 వేల చొప్పున చెక్కును మంత్రికి అందించారు.

## 'భారత్' బ్రాండ్ శనగపప్పుకి డిమాండ్




న్యూఢిల్లీ: ధరల కట్టడి వ్యూహంలో భాగంగా కేంద్రం 'భారత్' బ్రాండ్ కింద విక్రయిస్తున్న శనగపప్పుకి గణనీయంగా ఆదరణ లభిస్తోంది. ప్రవేశపెట్టిన నాలుగు నెలల్లోనే మార్కెట్లో పావు వంతు వాటా దక్కించుకుంది. ఇతర బ్రాండ్స్‌తో పోలిస్తే రేటు తక్కువగా ఉండటం ఇందుకు దోహదపడుతోందని వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ తెలిపారు. భారత్ బ్రాండ్ శనగపప్పు ధర కిలోకి రూ. 60గా ఉండగా, ఇతర బ్రాండ్స్ రేటు సుమారు రూ. 80 వరకు ఉంటోందని పేర్కొన్నారు. 2023 అక్టోబర్‌లో ప్రవేశపెట్టినప్పటి నుంచి భారత్ బ్రాండ్ శనగపప్పు 2.28 లక్షల టన్నుల మేర అమ్ముడైందని, నెలకు సగటున 45,000 టన్నుల అమ్మకాలు నమోదవుతున్నాయని సింగ్ చెప్పారు. ప్రాథమికంగా 100 రిటైల్ పాయింట్స్‌తో మొదలుపెట్టి నేడు 21 రాష్ట్రాల్లోని 139 నగరాల్లో 13,000 పైచిలుకు మొబైల్, ఫిక్సిడ్ రిటైల్ అవుట్‌లెట్స్ స్థాయికి ఇది విస్తరించిందని ఆయన చెప్పారు. నాఫెడ్, కేంద్రీయ భండార్ వంటి సంస్థల ద్వారా ప్రభుత్వం శనగపప్పు విక్రయాలు చేపట్టడం ఇదే ప్రథమం. ఈ ఏజెన్సీలు శనగలను సబ్సిడీ రేటుపై కేజీకి రూ. 47.83 చొప్పున కొనుగోలు చేసి వాటిని మిల్లు పట్టి, పాలిష్ చేసి కేజీకి రూ. 60 చొప్పున భారత్ బ్రాండ్ కింద విక్రయిస్తాయి.

## మంత్రి కొండా సురేఖను కలిసిన యాచారం మండల కాంగ్రెస్ నాయకులు



యాచారం, ఫిబ్రవరి 01(తీన్మార్ న్యూస్): రాష్ట్ర అటవీ శాఖ,పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖను యాచారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. గురువారం యాచారం మండల కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షుడు మస్కు నరసింహ, బీసీ సెల్ మండల ప్రెసిడెంట్ వరికుప్పల తిరుమలేష్, వైస్ ప్రెసిడెంట్ నారోజు శివలింగ చారి, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రామావత్ రాజేందర్, యాచారం మండలంలోని దేవాలయాలు అభివృద్ధి చేయాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతు త్వరలోనే యాచారం మండలం లో పర్యటిస్తానని మంత్రి తెలిపారని సంతోషం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే ఆదేశం.. వేళకు తెరుచుకోని సచివాలయం!




పెద్దపప్పూరు, : మండలంలోని ముచ్చుకోట గ్రామ సచివాలయ సిబ్బందిని మూకుమ్మడిగా తాడిపత్రిలోని తన కార్యాలయానికి రావాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశించడంతో గ్రామ సచివాలయం మధ్యాహ్నం 12. 10 గంటల వరకూ తెరుచుకోలేదు. 12.10 గంటలకు వాచ్‌మెన్ సచివాలయాన్ని తెరిచినా మధ్యాహ్నం 2 గంటల వరకూ సిబ్బంది హాజరు కాకపోవడంతో కుర్చీలు ఖాళీగానే కనిపించాయి. సచివాలయ సేవల కోసం వచ్చిన ముచ్చుకోట, వరదాయపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సచివాలయంలో ఒక్కరూ కూడా లేకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఈ నెల 11న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముచ్చుకోటలో పర్యటించిన సందర్భంలో ప్రజలు వివిధ సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమయంలో సచివాలయ ఉద్యోగులెవరూ హాజరు కాలేదు. దీంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే తాడిపత్రిలోని తన కార్యాలయానికి మంగళవారం పిలిపించుకున్నారు. ఉదయం 10 గంటలకు సచివాలయ ఉద్యోగులు ఎమ్మెల్యే కార్యాలయంలో హాజరైనా ఆయన అందుబాటులో లేకపోవడంతో మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఎదురు చూసి ఎమ్మెల్యే రావడం ఆలస్యమవుతుందని కార్యాలయ సిబ్బంది తెలపడంతో వారు వెనుదిరిగి సచివాలయానికి చేరుకున్నారు. ఈ విషయంపై ఎంపీడీఓ రామకృష్ణను వివరణ కోరగా 'సచివాలయంలో ఒకరు ఉండాల్సింది. ఎమ్మెల్యే అందరూ రావాలని ఆదేశించడంతో తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాల్సి వచ్చింది. ఎమ్మెల్యే పిలిచినప్పుడు సిబ్బంది హాజరు కావడంలో తప్పేమీ లేదు' అని పేర్కొన్నారు.

# యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా



రాయదుర్గం, న్యూస్‌టుడే : రాయదుర్గం నియోజకవర్గం నుంచి కర్ణాటకకు పెద్దఎత్తున అక్రమంగా ఇసుక తరలుతోంది. అధికార పార్టీ నాయకులు కొందరు రోజూ వందల వాహనాల్లో ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గుమ్మఘట్ట మండలంలోని గుమ్మఘట్ట, రంగచేడు, భూపసముద్రం సమీపాల్లోని వేదావతి హగరిలో పగలంతా ఇసుక తవ్వి ఒక చోట నిల్వ చేసి.. రాత్రుళ్లు పక్కనే ఉన్న కర్ణాటకలోని కొండ్లపల్లి, మల్లసముద్రం, కోనసాగరం, గౌరసముద్రం ప్రాంతాలకు తీసుకెళ్లి ఒక్కో ట్రాక్టర్ ఇసుక రూ.4,500 విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ట్రాక్టర్లకు ఇసుక నింపటానికి మూడు బ్యాచ్‌లుగా హమాలీలను ఇక్కడ ఏర్పాటు చేసుకున్నారంటే తవ్వకాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో ఇట్టే అర్థమవుతోంది. భూపసముద్రం, రంగచేడు సమీపాన వేదావతి హగరిలో తవ్వకాలు జరిపి ట్రాక్టర్లలో రాయదుర్గం పట్టణానికి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. అధికార పార్టీ వాళ్లం.. మమ్మల్ని అడిగేదెవరనే ధీమాతో అక్రమార్కులు వ్యవహరిస్తున్నారు.హగరి నుంచి ట్రాక్టర్ బయటికొచ్చి గుమ్మఘట్ట గ్రామం దాటాలంటే పోలీసు స్టేషన్, రెవెన్యూ కార్యాలయం మీదుగా వెళ్లాలి. ఆ కార్యాలయాల ముందే అక్రమంగా ఇసుక తరలిపోతున్నా అధికారులెవరూ పట్టించుకోవడంలేదు. ఇసుక వాహనాలను కర్ణాటక సరిహద్దు దాటించేందుకు రెవెన్యూ శాఖలోని కింది స్థాయి సిబ్బంది కొందరు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. రోజూ వందకు పైగా ట్రాక్టర్లతో ఇసుకను తరలించి అనుకూలమైన చోట డంపింగ్ చేస్తున్నారు. రాత్రుళు గుట్టుచప్పుడు కాకుండా కర్ణాటకకు రోజూ వందల ట్రాక్టర్లలో తరలిస్తూ.. జేబులు నింపుకొంటున్నారు. అధికారులకు వివరాలన్నీ తెలిసినా అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు.

# వ్యాధి నిర్ధారణ, నివారణే కీలకం




తిరుపతి: పశువులకు వచ్చే వ్యాధులను అదుపు చేయడం, వ్యాప్తిని నివారించడం ఎంతో ముఖ్యమని శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఉపకులపతి ఆచార్య డి.భారతి అన్నారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర పశు వైద్య వర్సిటీ రాష్ట్రస్థాయి పశు వ్యాధి నిర్ధరణ ప్రయోగశాలలో ఆధ్వర్యంలో 'వ్యాధి నిర్ధరణ- వ్యాప్తి నివారణ సంబంధమైన అత్యాధునిక పద్ధతులు, సరళి' అనే అంశంపై చేపట్టిన మూడురోజుల జాతీయ సదస్సును ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మానవ వైద్యంతో సమానంగా పశు వైద్యం ఆధునికత సంతరించుకుందని, మూగజీవాల విషయంలో వ్యాధి నిర్ధరణ అనేక సవాళ్లతో కూడుకున్న అంశమన్నారు. పశువైద్య వర్సిటీ పరిశోధన సంచాలకులు డా.సర్జన్‌రావు మాట్లాడుతూ తిరుపతిలో అత్యాధునిక సౌకర్యాలతో అందుబాటులోకి తెచ్చిన రాష్ట్రస్థాయి పశు వ్యాధి నిర్ధరణ ప్రయోగశాల ద్వారా వ్యాధి నిర్ధరణ సులభమవుతుందని తెలిపారు. సదస్సు కార్యనిర్వహక కార్యదర్శి డా.రాణి ప్రమీల మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుంచి వ్యాధి నిర్ధరణ కోసం నమూనాలు అందుతున్నాయని, పలు జూనోటిక్ వ్యాధులు, ప్రాణాంతక వ్యాధుల నిర్ధరణ వేగంగా చేస్తున్నామన్నారు. సదస్సుకు 120 మందికి పైగా శాస్త్రవేత్తలు హాజరవుతున్నట్లు ఆమె వివరించారు. ఇన్‌ఛార్జి ఉపకులపతి గోపాలకృష్ణ ద్వివేది ముఖ్యఅతిథిగా, పద్మావతి మహిళా వర్సిటీ వీసీ ఆచార్య భారతి, సంస్కృత విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి గౌరవ అతిథులుగా హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. డీన్ డా.జగపతి రామయ్య, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.


## రైతులకు పరిహారం

# అందేలా కృషి : కేంద్ర కరవు బృందం



మడకశిర : తీవ్ర వర్షాభావంతో దెబ్బతిన్న పంట పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించామని, పాడి పశువులకు గడ్డి, నీటి కొరత కూడా తీవ్రంగా ఉన్నట్లు గుర్తించామని, రైతుల ఆవేదనను చూశామని నివేదికను తయారు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన సాయం అందేలా కృషి చేస్తామని కేంద్ర కరవు బృందం సభ్యులు పి.దేవేంద్రరావు, కృష్ణ, ప్రదీప్‌కుమార్, అంజుబసేరా పేర్కొన్నారు. మండలంలోని బుళ్లసముద్రం వద్ద రైతు లక్ష్మీదేవమ్మ, హరేసముద్రం గ్రామం వద్ద రైతు వెంకోబప్ప సాగు చేసిన కంది, వేరుసెనగ పంటలను బుధవారం వారు పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం కదిరేపల్లి రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన దెబ్బతిన్న పంట పొలాల ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించి ఎంత మంది రైతులకు సంబంధించి ఎన్ని ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయనే వివరాలను వ్యవసాయాధికారులతో తెలుసుకుని నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి, సబ్ కలెక్టర్ కార్తిక్, జిల్లా వ్యవసాయాధికారి వై.వి. సుబ్బారావు, జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖర్, సూక్ష్మ నీటిపారుదల శాఖ పీడీ సుదర్శన్, పశుసంవర్ధక శాఖ డీడీ పెంచలయ్య, ఏడీ అమర్, వ్యవసాయ శాఖ ఏడీఏ కృష్ణమీనన్, ఏఓ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు. భాజపా నాయకులు చంద్రశేఖర్, రైతు సంఘం నాయకులు సోమకుమార్, వేమారెడ్డి, రామచంద్రప్ప, శ్రీరామప్ప తదితరులు కేంద్ర బృందాన్ని కలిసి వినతి పత్రాలు అందజేశారు. వేరుసెనగ పంట సాగు చేసి నష్టపోయిన రైతులకు ఫైనాన్స్ ప్రకారం రూ.40 వేలు, ఉద్యాన పంటలకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. నీరు లేక ఎండిన దానిమ్మ, వక్క తదితర తోటకు ఎకరాకు రూ.లక్ష పరిహారం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో పరిహారం అందించేందుకు చేస్తున్న ఈ-పంట నమోదు లోపభూయిష్టంగా ఉందని, పంట సాగు చేసి నష్టపోయిన ప్రతి రైతు వివరాలు సేకరించాలని కోరుతూ తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, నాయకులు కరవు బృందం అధికారులకు వినతిపత్రం అందజేశారు. బుధవారం మడకశిర నియోజకవర్గంలో కేంద్ర కరవు బృందం సభ్యులు పంటలను పరిశీలించారు. బృందాన్ని కలిసిన తెదేపా నాయకులు నియోజకవర్గ పరిస్థితిని వివరించారు. 5 మండలాల పరిధిలో 70శాతం బీడు భూములుగా మారాయని, దాదాపు 25 వేల మంది ఉపాధి కోసం బెంగళూరుకు వలస వెళ్లారని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు మనోహర్, డాక్టర్ కృష్ణమూర్తి, భక్తర్, పుల్లయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

# 'మేకల, గొర్రెల పెంపకందారులను ఆదుకోవాలి'



డోన్ : మాంసం ఉత్పత్తుల్లో కీలకంగా ఉండి సమాజానికి పౌష్టికాహారం అందిస్తూ రాష్ట్రానికి లాభాలు తెచ్చి పెడుతున్న గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయాలని చేతివృత్తుల సమాఖ్య జాతీయ నాయకుడు, అఖిల భారత మత్స్య కార్మిక సమాఖ్య జాతీయ అధ్యక్షుడు జేవీ సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. పట్టణంలోని కొత్తబస్టాండు సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో జీవాల సంరక్షణ-జీవనోపాధి సమస్యలపై ఆంధ్రప్రదేశ్ గొర్రెలు, మేకల పెంపకందారుల రాష్ట్ర సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న జేవీ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల, మేకల పెంపకందారుల సంక్షేమాన్ని గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు.

గొర్రెలు, మేకలకు సీజనల్ వ్యాధులు వస్తే వాటిని పట్టించుకోవడానికి సరైన వెటర్నరీ అధికారులు కూడా పూర్తి స్థాయిలో లేరని ?అన్నారు. గ్రామాల్లో ప్రత్యేకంగా గొర్రెలు, మేకలను మేపుకునేందుకు పచ్చిక బైళ్లను ప్రభుత్వం కేటాయిం చాలన్నారు.

## ధ్రువీకరణ పత్రాల్లో తప్పులు..

# దరఖాస్తుదారులకు తిప్పలు




అనంతపురం:సర్వజన వైద్యశాలలో జనన, మరణ ధ్రువపత్రాల జారీ ఓ ప్రహసనంగా మారింది. పత్రాల జారీలో ఉద్యోగుల నిర్లక్ష్యం కారణంగా వాటిల్లో తప్పులు వస్తున్నాయి. ఇందుకు ఉద్యోగులు కారణమైతే.. దరఖాస్తుదారులకు ప్రయాసలు వస్తున్నాయి. సరిదిద్దేందుకు వెళ్తే ఛీత్కారాలు వస్తున్నాయి. వెరసి కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతూ విసుగెత్తిపోతున్నారు. దరఖాస్తుదారుల పేర్లు, వారి వివరాల నమోదులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉద్యోగులపై ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. తమ తప్పు లేకపోయినా ఎంఆర్వో, వీఆర్వో, గెజిటెడ్ అధికారుల వద్దకు పత్రాలను తీసుకెళ్లి సంతకాలు పెట్టాలని విన్నవించుకుంటు న్నారు. సదరు అధికారులు తామెందుకు సంతకాలు చేస్తామని మీరే వెళ్లి ఆసుపత్రి అధికారులను కలవండని చెబుతుండటంతో దరఖాస్తుదారులు విసుగెత్తిపోతున్నారు. ధ్రువీకరణ పత్రాల జారీ విభాగానికి సంబంధించి ఏడాది నుంచి ఇన్‌ఛార్జిగా స్టాటికల్ అధికారి వ్యవహరిస్తున్నారు. నెల రోజులుగా ఆ అధికారి సెలవుపై వెళ్లారు. మరో అధికారికి బాధ్యతలు అప్పగించకపోవటంతో అతను అంతా తానై ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడు. ఇన్‌ఛార్జినంటూ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నాడు. రోజువారీగా రమారమి జనన 60, మరణ 60 ధ్రువీకరణ పత్రాలు జారీ అవుతున్నాయి. వీటిని ఏ రోజుకు ఆ రోజు ఇవ్వాలంటే కొంతమంది ఉద్యోగులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని దరఖాస్తుదారులు వెల్లడిస్తున్నారు. జారీ చేస్తున్న జనన, మరణ ధ్రువీకరణ పత్రాల్లో 70 శాతం మేర తప్పులు దొర్లుతున్నాయి. వీటిని దిద్దుకునేందుకు రోజుకు 20కి పైగా ఆసుపత్రి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు అంచనా. దరఖాస్తుదారుల ఆధార్, రేషన్ కార్డులో వివరాలను పరిశీలించకుండానే పత్రాలను జారీ చేస్తుండటంతో పరిస్థితి తలెత్తుతోంది. దరఖాస్తుదారులు ఉరుకు పరుగులతో వచ్చి ఉసూరంటున్నారు. ఆధార్‌లో పేర్కొన్న విధంగానే కేస్ షీట్‌లో లబ్ధిదారు వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొందుతూ చనిపోయిన వారికి మరణ ధ్రువీకరణ పత్రాన్ని పొందేందుకు దరఖాస్తు చేసుకుంటారు. వీటిల్లో కూడా తప్పులే వస్తున్నాయి. దీంతో మరోసారి ఆసుపత్రికి వచ్చి ఉద్యోగులతో వాగ్వాదానికి దిగుతున్నారు.


## పునాదులకే పరిమితమైన ఇళ్లు

# కాలనీల్లో కనిపించని మౌలిక వసతులు



పుట్టపర్తి :'జగన్ అన్నయ్యా.. సొంతిటి కల సాకారం చేస్తానంటివి.. నీవు ఇచ్చే రూ.1.80 లక్షలు ఏ మూలకూ సరిపడటం లేదు. అప్పులు చేసి చిన్నపాటి ఇల్లు నిర్మించుకున్నాక వెళ్లాలంటే కాలనీలో కనీస సౌకర్యాలు లేవు. ఎలా కాపురం చేయాలి' అని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇళ్లు నిర్మించుకున్నా.. అద్దె ఇంట్లోనే జీవించాల్సిన దుస్థితి వచ్చిందని వాపోతున్నారు. శ్రీసత్యసాయి జిల్లావ్యాప్తంగా 301 జగనన్న కాలనీలు ఉండగా.. ఎక్కడా పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించిన దాఖలాలు లేవు. కాలనీల్లో 31,944 గృహాలు మంజూరు కాగా, కేవలం 4,434 మాత్రమే అష్టకష్టాలు పడి పూర్తి చేసుకున్నారు. ఏ కాలనీలో చూసినా అర్ధాంతరంగా ఆగిపోయిన పునాదులే దర్శనం ఇస్తున్నాయి. ప్రభుత్వానివి ఆర్భాటపు ప్రకటనలే తప్ప కనీస వసతులు కల్పించాలనే ధ్యాస లేదు. ధర్మవరం పట్టణంలో కుణుతూరు కాలనీ పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. ఈ లేఅవుట్‌లో మొత్తం 1,893 పట్టాలు ఇచ్చారు. ఇంటి నిర్మాణానికి ఏమాత్రం అనువైన చోటే కాదని లబ్ధిదారులు వాపోతున్నారు. ఎటుచూసినా పునాదులే కనిపిస్తాయి. కనీసం 10శాతం కూడా ఇక్కడ ఇళ్ల నిర్మాణాలు జరగలేదు. పునాదులు నిర్మించి వదిలేయడంతో కంప చెట్లు ఎక్కువైపోతున్నాయి. ట్యాంకు రూ.600 ఇచ్చి కొనుగోలు చేయాల్సిందే. సరైన రోడ్డు లేకపోవడంతో వాహనాలు రావాలన్నా తీవ్ర ఇబ్బందులకు గురి కాక తప్పడం లేదు. విద్యుత్తు స్తంభాలు పెట్టినా కరెంటు మాత్రం లేదు. ప్రభుత్వం ఇచ్చే డబ్బులు పునాది, గోడలు వేయడానికే సరిపోతుంది. మరి ఓ ఇల్లు నిర్మించాలంటే అదనంగా రూ.6 లక్షల నుంచి రూ.7 లక్షలు ఖర్చు చేయాల్సిందే. నిర్మించుకోకపోతే ఎక్కడ స్థలం పోతుందోనని బంగారం తాకట్టు పెట్టి, వడ్డీకి అప్పులు తెచ్చి పనులు చేపడుతున్నారు. నిర్మాణానికి అవసరమైన నీరు కూడా కొనుక్కోవాల్సిన దుస్థితి. నిర్మాణ సామగ్రి ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. ఇలా అన్నీ కలిసి లబ్ధిదారులకు సొంత ఇంటి నిర్మాణం పెను సవాలుగా మారింది. అసలే కాలనీలు చాలా చోట్ల ఊరికి దూరంగా ఇస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎంతో సతమతమవుతున్న ప్రజలు కష్టపడి పూర్తి చేసుకున్నప్పటికీ అధికారులు ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదు. రహదారులు, నీరు, విద్యుత్తు, డ్రైనేజీ ఇలా ఏ ఒక్కటీ కల్పించిన పాపనపోలేదు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యుత్తు, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ అధికారులకు నివేదికలు ఇవ్వడం జరిగింది. తాగునీరు, విద్యుత్తు సౌకర్యం కల్పిస్తున్నాం. రహదారులు, డ్రైనేజీల నిర్మాణానికి కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నాం.

# పది పరీక్షల నిర్వహణలో నిధుల గోల్‌మాల్




కర్నూలు : పదో తర గతి పరీక్ష పత్రాల మూల్యాంకనానికి ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన రెమ్యునరేషన్ నిధులను విద్యాశాఖ అధికారులు కాజేశారు. రెమ్యునరేషన్ కోసం ఉపాధ్యాయులు 9 నెలల నుంచి జిల్లా విద్యాశాఖ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారులకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నెల 11న కలెక్టరేట్‌లో జరిగే స్పందన కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం కనిపించలేదు. అయితే విద్యాశాఖ అధికారులు మాత్రం ఉపాధ్యాయులందరికీ రెమ్యునరేషన్ జమ చేశామని బుకాయిస్తున్నారు. మే, జూన్ నెలలో జరిగిన పదో తరగతి పరీక్షలకు, సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు రూ.70 లక్షలు జిల్లా విద్యాశాఖ ఖాతాలో జమ అయ్యాయి. ఈ నిధులను పరీక్షల నిర్వహణలో, స్పాట్ వాల్యుయేషన్‌లో ఉపాధ్యాయుల ట్రాన్స్‌పోర్టు, స్టేషనరీ వంటి ఖర్చులకు వాడుకోవాలి. ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్‌ను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలి. అయితే ఉపాధ్యాయులకు రావాల్సిన రెమ్యునరేషన్‌లో సగం మాత్రమే బ్యాంకు ఖాతాలో జమ చేసి మిగతా మొత్తాన్ని నొక్కేశారన్న ఆరోపణలున్నాయి. మరికొందరికి సగం కూడా రెమ్యునరేషన్ అందలేదు. గతంలో ఇలాంటి పరిస్థితి ఎన్నడూ లేదని ఉపాధ్యాయులు అంటున్నారు. విద్యాశాఖ అధికారులు ఒకరిపైన ఒకరు చెప్పుకుంటూ తప్పించుకుని తిరుగుతున్నారని ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో భారీ ఎత్తున నిధుల గోల్‌మాల్ జరిగిందని వారు అంటున్నారు. దీనిపై కలెక్టర్ విచారణ కమిటీని వేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నారు. మే, జూన్ నెలలో జరిగిన పదో తరగతి పరీక్షల రెమ్యునరేషన్ రూ.4వేలు ఇప్పటికీ ఇవ్వలేదు. ఆఫీసు చుట్టూ తిరిగి వేసారి పోయాను. అధికారులు స్పందించడం లేదు. మే, జూన్ నెలల్లో పదో తరగతి పరీక్షల స్పాట్ జరిగింది. రెమ్యునరేషన్ రూ.2వేలు మాత్రమే ఇచ్చారు. సప్లిమెంటరీ పరీక్షలకు రూ.3వేలు ఇవ్వాల్సి ఉండగా రూ.1,200 మాత్రమే ఇచ్చారు. పది స్పాట్ నిధులు దుర్వినియోగం చేసిన డీఈవోను సస్పెండ్ చేయాలి. పది పరీక్షలు ముగిసి 8 నెలలు కావస్తుంది. ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రెమ్యునరేషన్ చెల్లించలేదు. విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు కొందరికి సగం మాత్రమే ఇచ్చారు. మరి కొందరికి అసలు ఇవ్వలేదు.

# మహాశక్తి మేనిఫెస్టోతో మహిళలకు వరం



ఓర్వకల్లు, : టీడీపీ ప్రకటించిన మహాశక్తి మేనిఫె స్టోతో మహిళలకు వరం లాంటిదని టీడీపీ పాణ్యం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు.మండలంలోని కొమరోలు గ్రామంలో మహిళలకు భవిష్యత్తుకు గ్యారెంటీ, మహాశక్తి పథకంలో భాగంగా ఇంటిం టికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా గౌరు చరిత మా ట్లాడుతూ మహిళలకు టీడీపీ అధికారంలోకి వస్తే ఎన్నో ప్రయోజనాలు ఉం టాయన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు, అత్యాచారాలు, అత్యచారాలు మితిమీరి పోతున్నా సీఎం జగన్ పట్టించుకోక పోవడం సిగ్గు చేటన్నారు. ముఖ్య మంత్రిగా చంద్రబాబు అయితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గోవిం దరెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, నాయకులు విశ్వేశ్వరరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, భాస్కర్ రెడ్డి, రామాంజినేయులు, నాగమల్లేష్, రామమద్దిలేటి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కోడుమూరు(రూరల్): దుర్మార్గ వైసీపీ ప్రభుత్వానికి అంతిమ రోజులు నడుస్తున్నాయని టీడీపీ కోడుమూరు ఇన్‌చార్జి ఆకెపోగు ప్రభాకర్ అన్నారు. సోమవారం వర్కూరులో బాబు ష్యూరిటీ భవిష్యతుకు గ్యారంటీ బాండ్లను అందించారు. ఈ సందర్భంగా టీడీపీ అధికారంలోకి వస్తే మ్యానిఫెస్టోలోని అన్ని పథకాలను అందిస్తామన్నారు. గూడూరు: సీఎం జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని టీడీపీ అధ్యక్షుడు గజేంద్ర గోపాల్ నాయుడు అన్నారు. సోమవారం గూడూరులో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెం టీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ పత్రాలను అందించారు.

# కొరవడిన పర్యవేక్షణ

చిత్తూరు: వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చెక్‌పోస్టులు(తనిఖీ కేంద్రాలు) కీలకం.. వీటి ద్వారా ఏటా రూ.కోట్ల ఆదాయం సమకూరుతోంది.. అలాంటి వాటిల్లో నిఘా కొరవడింది.. మొత్తం 27 చెక్‌పోస్టుల ద్వారా వ్యవసాయ అనుబంధ ఉత్పత్తుల తరలింపుపై సెస్ వసూలు చేస్తుంటారు.. వీటి మీదుగా నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి.. సిబ్బంది వాటిని ఆపి రవాణా అవుతున్న ఉత్పత్తులు, వాటి విలువను బేరీజు వేసి సెస్ మొత్తాన్ని చెల్లించకపోతే వసూలు చేయాలి.. ఇంతటి కీలకమైన చెక్‌పోస్టులపై నిఘా కొరవడింది.ప్రస్తుతం జిల్లాలో మార్కెటింగ్ శాఖ పరిధిలో అమలవుతున్న విధానంలో కేంద్రాల్లో సిబ్బంది చెప్పిందే లెక్క తప్ప.. ఇతర తనిఖీ మార్గాలు లేవు. నిఘా నేత్రాలు(సీసీ కెమెరాలు), వాటి అనుసంధానం ద్వారా ఆయా మార్గాల మీదుగా రాకపోకలు సాగించే వాహనాలు, చెక్‌పోస్టుల వద్ద ఆగుతున్నవి ఎన్ని? వాటి నుంచి రుసుములు వసూలు, సిబ్బంది పనితీరు తదితర ప్రక్రియలను అధికారులు నేరుగా చూసే వీలుంటుంది. తద్వారా లోపాలు, అక్రమాలు అరికట్టవచ్చు. ముఖ్యంగా తమిళనాడు, కర్ణాకట రాష్ట్రాలకు జిల్లా సరిహద్దు కావడంతో పెద్దఎత్తున పంట ఉత్పత్తులు రవాణా అవుతుంటాయి. కొందరు దీన్ని ఆసరాగా చేసుకుని సెస్ చెల్లించకుండానే అడ్డదారుల్లో తరలిస్తుం టారు. ఇలాంటి సమయాల్లో చెక్‌పోస్టుల సిబ్బంది అడ్డుకుని సెస్ కట్టించుకోవాలి.



కాగా ఆయా చెక్‌పోస్టుల పరిధిలోని కొందరు సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తూ మార్కెట్ కమిటీల ఆదాయానికి గండి కొడుతున్నారనే బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. మార్కెట్ కమిటీల చెక్‌పోస్టుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. ఏళ్లుగా దస్త్రాల్లోనే ఉంది తప్ప అడుగు ముందుకు పడలేదు. ప్రభుత్వం దృష్టి సారించి తగిన నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. నిఘా నేత్రాలు ఏర్పాటు చేస్తే మార్కెట్ కమిటీలకు ఆదాయం పెరగనుంది. అదే సమయంలో అక్రమాలకు అడ్డుకట్ట వేసే వీలుంది.

# ప్రభుత్వాసుపత్రిపై పెత్తనం ఎవరికి..?

చిత్తూరు : చిత్తూరు ప్రభుత్వాసుపత్రి జిల్లావ్యాప్తంగా ఎంతో మందికి పురుడు పోసింది.. విపత్కర సయయాల్లో ఎందరో ప్రాణాలు కాపాడింది.. జిల్లా నలుమూలల్లోని ప్రజలకు పైసా ఖర్చు లేకుండా ఉచిత వైద్యం అందించి ఎంతో గుర్తింపు పొందింది.. అలాంటి ప్రభుత్వాసుపత్రిపై పెత్తనం ప్రభుత్వానికా..? లేక అపోలో సంస్థకా..? అనే ప్రశ్న అందరిలోనూ మెదులుతోంది.. దీనిపై గుట్టుచప్పుడు కాకుండా జరుగుతోన్న మంతనాలపై సర్వత్రా చర్చనీయాంశమైంది. 2015-16లో ప్రభుత్వాసుపత్రిని అపోలో సంస్థకు మూడేళ్ల ఒప్పందం ప్రాతిపదికన ఇచ్చారు. వారం రోజుల వ్యవధిలోనే ఆ ఒప్పందాన్ని 33 సంవత్సరాలకు పెంచారు. అప్పటి నుంచే ప్రభుత్వాసు పత్రిపై అక్కడి వైద్యాధికారులు, సిబ్బంది పట్టు పూర్తిగా కోల్పోయారు. చివరకు ప్రభుత్వ వైద్యులు, అధికారులు సైతం అపోలో సంస్థకే సహకరించే పరిస్థితి. ఉద్యోగ విరమణ పొందిన అనంతరం అపోలో గూటికే చేరాలనే కారణంతో ఏటా ప్రభుత్వాసుపత్రి ఉద్యోగుల సంఖ్య తగ్గుతున్నా ఎవరూ అడ్డుకునే ప్రయత్నం చేయలేకపోయారు. ఆయా అధికారుల తీరుతో వందల్లో ఉన్న ప్రభుత్వ వైద్యుల సంఖ్య ప్రస్తుతం పదుల్లోకి చేరింది. ఇద్దరి మధ్య సమన్వయ లోపం కారణంగా ప్రజలకు సరైన వైద్య సేవలు అందడం లేదనేది బహిరంగ సత్యం. ఇలాంటి పరిస్థితుల్లో గత నెలలో ఉన్నతాధికారుల ఆదేశాలతో త్రిసభ్య కమిటీ ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన విషయం విదితమే. ఆ సమయంలో ప్రభుత్వ-అపోలో ఆస్పత్రిలో ఎన్నో లోపాలు ఉన్నట్లు సదరు కమిటీ గుర్తించింది. రక్తపరీక్ష ల్యాబ్‌లలో థైరాయిడ్, డెంగీ, మరికొన్ని పరీక్షలు చేయడం లేదని నిర్ధరించారు. ఖరీదైన యంత్రాలు ఉన్నా వినియోగించట్లేదని, వాటి మరమ్మతులూ చేయట్లేదని తేలింది. ఉన్నతాధికారులకు నివేదించి మార్పు తెస్తామని బృంద సభ్యులు వివరించారు. ఆ సమయంలో ప్రభుత్వాసుపత్రిపై ఒక్కరికే పెత్తనం ఉండేలా చూడాలని అపోలో కమిటీకి విన్నవించింది. ఈ విషయం ఆనోటా, ఈనోటా పడడంతో జిల్లా వాసుల్లో ఆందోళన నెలకొంది. ఎన్నో ఏళ్ల



నుంచి ప్రజలకు సేవలు అందించిన ఆస్పత్రి అపోలో సంస్థకు వెళ్తే ఉచిత వైద్యం అందని ద్రాక్షేనని వాదనలు వినిపిస్తున్నాయి. ఇటీవల విజయవాడలో వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చిత్తూరు ప్రభుత్వాసుపత్రిపై పెత్తనం ఎవరికి..? అనే చర్చ రావడం.. డిసెంబరులో అపోలో సంస్థ పెద్దలు వస్తే మళ్లీ చర్చించాలని నిర్ణయించడంతో ప్రభుత్వాసుపత్రి ఉద్యోగులతో పాటు జిల్లా వాసుల్లో చర్చ నెలకొంది. గుట్టుచప్పుడు కాకుండా మంతనాలు..?: ప్రభుత్వాసుపత్రిని పూర్తిగా అపోలో సంస్థకే కట్టబెట్టాలని రహస్యంగా మంతనాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నిర్ణయాన్ని ఒకట్రెండు వారాల్లో ప్రకటించే అవకాశాలు ఉందని తెలిసింది. దీనిపై ఇప్పటికే ప్రభుత్వాసుపత్రిలోని అధికారులు, సిబ్బందిలో కలవరం ఒపింది. ఆస్పత్రిని అపోలోకు కట్టబెడితే.. ఇక్కడి ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుంది. ప్రజలకు ఉచిత వైద్య సేవలు సైతం ఇకపై ప్రశ్నార్థకమేననే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉచిత వైద్య సేవలు అవసరమైతే ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందనే ఆందోళనా లేకపోలేదు. ఏళ్ల చరిత్ర ఉన్న ప్రభుత్వ ఆస్పత్రి ప్రైవేటు పరమవుతున్నా.. ఏ ఒక్కరూ గొంతెత్తకపోవడం బాధాకరమని ఆస్పత్రి వర్గాలు అంటున్నాయి.

# అంగన్‌వాడీల ఆగ్రహ జ్వాల



కాకినాడ:అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి, సచివాలయ ఉద్యోగులతో నిర్వహించడంపై అంగన్‌వాడీ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు. సమ్మెను నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోం దని గళమెత్తారు. జగన్ ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు, అణిచివేతలకు పాల్పడినా.. సమ్మె ఆపేది లేదన్నారు. మూడురోజులుగా ధర్నాచౌక్ వద్ద నిరసన శిబిరం నిర్వహిస్తున్నారు. అక్కడి నుంచి ప్రదర్శనగా జడ్పీ కార్యాలయానికి చేరుకుని, ఆందోళన చేశారు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబీరాణి మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులతో తాళాలు పగులగొట్టించడం సిగ్గు చేటన్నారు. విలువైన వస్తువులు పోతే ఎవరు సమాధానం చెబుతారని ప్రశ్నించారు. జడ్పీ సీఈవో ఏ.రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్‌సాబ్జీకి సంతాపం తెలిపారు.తెదేపా, జనసేన, సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. జనసేన పీఏసీ సభ్యుడు, కాకినాడ గ్రామీణ ఇన్‌ఛార్జి పంతం నానాజీ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కటకంశెట్టి ప్రభాకర్(బాబీ), తదితరులు సంఘీభావం తెలిపారు.

# గుంతలు పూడ్చి జనసైనికుల నిరసన

సామర్లకోట:సామర్లకోట-కాకినాడ ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని జనసేన పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మల రామస్వామి హెచ్చరించారు. గుంతలతో ప్రమాదకరంగా మారిన సామర్లకోట-కాకినాడ ప్రధాన రహదారి దుస్థితిపై ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. గుంతలు పూడ్చుదాం.. ప్రాణాలకు కాపాడుదాం.. అనే కార్యక్రమాన్ని జనసేన నాయకులు నిర్వహించారు. మండలంలోని వీకే రాయపురం నుంచి మాధవపట్నం వరకు ఆరు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టి గుంతలు పూడ్చి నిరసన తెలియజేశారు. నిద్రపోతున్న ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకే ఈ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహ్మన్‌రెడ్డిని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని



రామస్వామి పేర్కొన్నారు. సుంకర కృష్ణవేణి, పిట్టా జానకి రామయ్య, పెంకె వెంకటలక్ష్మి, పిల్లా శ్రీను, పన్నీరు వెంకటేశ్వరరావు, మంచెం సాయి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కార్యకర్తల డిమాండ్లు పరిష్కరించాలి



తెనాలి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఒక హామీ ఇచ్చి, తరవాత మరొకటి చేస్తున్నారని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఆయనతెనాలిలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల నిరసనకు మద్దతు తెలిపి మాట్లాడారు. వారితో కూర్చొని మాట్లాడితే పరిష్కారమయ్యే సమస్యలకు కూడా ఘర్షణ వాతావరణానికి తెరదీశారన్నారు. రాజధాని అమరావతి రైతులతో కూడా ఇలానే వ్యవహరించారని మండిపడ్డారు. ఘర్షణ అంటే సీఎంకు ఇష్టమని, అంగన్‌వాడీల సమస్యలపై కూడా బటన్ నొక్కితే సరిపోయేదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అంగన్‌వాడీలు క్షేత్ర స్థాయిలో అందించే సేవలు వెలకట్టలేనివన్నారు. అలాంటి వారిని రోడ్డెక్కెలా చేయడం దురదృష్టకరమన్నారు. పొరుగు రాష్ట్రంలో ఇస్తున్న వేతనాలు ఇవ్వాలని వారు కోరడంలో న్యాయముందన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జనసేన పార్టీ నేత పవన్‌కల్యాణ్ అంగన్‌వాడీల సమస్యలపై సానుకూలంగా స్పందించారని, అండగా ఉంటామని తెలిపారు. తెదేపా, జనసేన ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఆర్థిక అంశాలను సామరస్యంగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు పనికి తగ్గ వేతనం ఇవ్వడంలో వైకాపా ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తల నిరసనకు ఆయన సంఘీభావం తెలిపారు.

# ఈ ముప్పు.. సర్కారుదే ఆ తప్పు!



రాజమహేంద్రవరం: సాగునీటి పారుదల వ్యవస్థ అభివృద్ధికి కృషిచేస్తున్నామంటూ ముఖ్యమంత్రి మొదలు ఎమ్మెల్యేల వరకు ప్రకటనలు గుప్పిస్తుంటారు..క్షేత్రస్థాయిలో ఎక్కడా ఆ పరిస్థితి కనిపించదు. తుపాను వస్తోందని హెచ్చరికలు మాత్రం చేసుంటారు.. రైతులు నష్టపోకుండా ముందస్తు కార్యాచరణ కానరాదు. వైకాపా ప్రభుత్వం వచ్చాక నీటి వనరుల నిర్వహణపై నిర్లక్ష్యం చూపడంతో రైతులకు వేదన తప్పడంలేదు. డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా ఉండటంతో ఇటీవల తుపానుతో పొలాలను ముంచేసిన నీరు నేటికీ దిగక పంటలను కోల్పోవాల్సి వచ్చింది.మిగ్‌జాం తుపానుతో కురిసిన భారీ వర్షాలకు లక్షల ఎకరాల్లోని వరి చేలు ముంపునకు గురై తటాకాలను తలపించడం అందరినీ కలచివేసింది. కొన్ని చోట్ల 20 రోజుల వరకు నీరు లాగే పరిస్థితి లేదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 1047 ప్రధాన, మధ్య, చిన్న తరహా, రెవెన్యూ డ్రెయిన్లు 2,826 కి.మీ పొడవున ఉన్నాయి. పూడిక పేరుకుపోవడానికి తోడు ఆక్రమణలతో ముంపు నీరు ముందుకు పారడంలేదు. దీంతో డ్రెయిన్లలోని నీరంతా పొలాల్లోకి విరుచుకుపడ్డంతో నష్టాలు చవిచూడాల్సి వచ్చింది. గోదావరి తూర్పు డెల్టా పరిధిలో 691, మధ్య డెల్టాలో 3,149, ఏలేరు ఇరిగేషన్ డివిజన్ పరిధిలో 126 ఆక్రమణలను గతంలోనే గుర్తించినా చర్యలు తీసుకోలేదు. చింతలమోరి-కేశవ దాసుపాలెం సరిహద్దు నుంచి కరవాక వరకు 23 కి.మీ. మేర విస్తరించిన శంకరగుప్తం మేజరు కాలువ నిర్లక్ష్యానికి గురైంది. దీనిలోకి పొన్నమండ- 1, 2, కూనవరం, పేములకాలువ, కత్తిమండ, వేపచెట్టు (మీడియం డ్రెయిను), అంతర్వేది-1 మైనరు డ్రెయిన్ల నుంచి 40 వేల ఎకరాలకు చెందిన మురుగు నీరు చేరి కరవాక వద్ద వైనతేయ నదిలో కలుస్తుంది. ప్రస్తుతం తిరిగి డ్రెయిన్‌లోకే చేరుతున్నాయి. వందల ఎకరాల్లోని కొబ్బరి చెట్లు చనిపోతున్నాయి. ఏటా చేలు ముంపునకు గురవుతున్నాయి. కేశనపల్లి నుంచి చింతలమోరి-కేశవదాసుపాలెం సరిహద్దు వరకు 16.4 కి.మీ. డ్రెడ్జింగ్ చేయాల్సి ఉంది. రూ.12 కోట్లతో ప్రతిపాదనలు వెళ్లినా మోక్షం లేదు.

# ప్రపంచ ఔషధశాలగా భారత్

పొన్నూరు,:దేశంలో ఫార్మారంగం శరవేగంగా అభివృద్ధి చెందడంతోపాటు ప్రపంచ దేశాలకు భారతదేశం ఔషధశాలగా పేరొందుతోందని ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎమ్ విలియమ్ క్యారే అన్నారు.చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మసీ ప్రాక్టీస్ ఆధ్వర్యంలో అడ్వాన్స్ ప్రాక్టీసెస్ ఇన్నోవేషన్ ఇన్ గ్లోబల్ హెల్త్‌కేర్ అనే అంశంపై మూడు రోజులు జరిగే అంతర్జాతీయ సదస్సునుప్రారంభించారు. ఈ సదస్సును కొలాబరేటివ్ బ్లెండింగ్ ఆఫ్ ఐడియాస్ అండ్ ఇన్‌సైట్స్ టు ఎంపవర్ ఫార్మాసిస్ట్స్ టువర్డ్స్ ఏ హెల్తియర్ వరల్డ్ అనే ఇతివృత్తంతో నిర్వహించగా ఆయన మాట్లాడారు. కరోనా అనంతరం ఫార్మారంగానికి మరింత ప్రాధాన్యం పెరిగిందన్నారు. మరో ముఖ్య అతిథి యూఎస్‌ఏలోని థింక్ రోమన్ వెంచర్స్, అవెండా ఇన్నోవేషన్స్ ఎండీ డాక్టర్ అశ్విని ధార్ మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మానవ శరీరంలో చోటు చేసుకుంటున్న అనేక రుగ్మతల నివారణకు సమర్థమైన ఔషధం అందించాల్సిన బాధ్యత




ఫార్మాసిస్ట్‌లదేనన్నారు. కార్యక్రమంలో యూఎస్‌ఏలోని యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లే ప్రొఫెసర్ చంద్రశేఖర్, విజ్ఞాన్ విద్యా సంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసబాబు, వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి 1000మందికి పైగా హాజరయ్యారు.

# కొత్తది వేయరు.. ఉన్నది బాగు చేయరు!

తెనాలి:విజయవాడ-తెనాలి మార్గంలో, పట్టణ శివారు కఠెవరం గ్రామం నుంచి తెనాలి వరకు సుమారు కిలోమీటన్నర రోడ్డు గుంతలతో అత్యంత అధ్వానంగా ఉంది. అటు నుంచి ఇటు ఆటోనగర్ నుంచి తెనాలి వైకుంఠపురం వరకు ప్రతిపాదిత నాలుగు వరుసల రోడ్డులో ఇదొక భాగం. వైకుంఠపురం నుంచి తెనాలి బస్టాండ్ సమీపం వరకు రోడ్డు పూర్తి కాగా, అక్కడి నుంచి నిర్మాణం నిలిచిపోయింది. బస్టాండ్ వద్ద నుంచి ఆటోనగర్ వరకు సుమారు రెండు కిలో మీటర్ల మేర నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనులు రూ.46 కోట్ల అంచనాలతో 2018వ సంవత్సరంలో మొదలై నేటికీ పూర్తి కాలేదు. ఆ విషయం అటుంచితే ఎలాగూ కొత్త రోడ్డు వేస్తున్నామన్న భావనతో మరమ్మతులూ చేపట్ట లేదు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత నాలుగున్నర సంవత్సరాలుగా చిన్న చిన్న గుంతలను కూడా పూడ్చక పోవడంతో, అవన్నీ అగాధాలుగా మారాయి. విజయవాడ, మంగళగిరి, దుగ్గిరాల నుంచి తెనాలి మీదుగా వేమూరు, పొన్నూరు, రేపల్లె నియోజకవర్గాలకు రాకపోకలు సాగించడానికి ఈ మార్గమే కీలకం. సాధారణ వాహనాలతో పాటు వివిధ మిల్లులు, ఇతర వాణిజ్యాలకు సంబంధించిన భారీ వాహనాలు తిరుగుతుంటాయి. ఈ క్రమంలో కఠెవరం నుంచి తెనాలి వైపు వచ్చే మార్గం అత్యంత అధ్వానంగా మారింది. దీనితో కొంత వరకు బాగున్న రెండో మార్గం (తెనాలి-కఠెవరం) మీదే అంటే ఒక వైపే రాకపోకలు సాగుతుండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన పోలీసులు



కొన్ని నెలల కిందట కొన్ని గుంతల్లో డస్ట్ తోలించారు. వాటి ఫలితం కొద్ది రోజులే నిలిచింది. ఈ క్రమంలో నవంబరు 18న ఈ రోడ్డులోనే ఒకే వైపు ఎదురెదురుగా వచ్చిన వాహనాలు ఢీకొని తెనాలి పట్టణ వాసి ఒకరు, గుంటూరు నివాసి మరొకరు ప్రాణాలు విడిచారు. అదే విధంగా అదే నెల 24న ఈ రోడ్డుమీద గుంత వల్ల వాహనం అదుపు తప్పి, ప్రమాదానికి గురై తెనాలి మండలం నిత్యం రద్దీ మార్గంలో కళ్ల ముందు కనిపిస్తున్న ఈ గుంతల వద్దే కొద్ది రోజుల కిందట తెదేపా-జనసేన నాయకులు ఉమ్మడిగా, భాజపా శ్రేణులు మరో మారు సత్వరం మరమ్మతులు చేయించాలంటూ నిరసన తెలిపారు. మరింత నష్టం జరగక ముందే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాల్సి ఉంది.

# పగలు రెక్కీ... రాత్రి చోరీలు



తెనాలి: పగటి సమయంలో ద్విచక్ర వాహనంపై సంచరిస్తూ రెక్కీ నిర్వహించి, అనువుగా ఉన్న దుకాణాలను గుర్తించి రాత్రి సమయంలో చోరీలు చేస్తున్న బృందాన్ని తెనాలి గ్రామీణ పోలీసులు అరెస్టు చేశారు. పోలీస్ స్టేషన్లో గురువారం సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్సై వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు. హోటల్‌లో పని చేస్తూ ఉండే గుంటూరుకు చెందిన బాలుడు, ఆటో డ్రైవర్ భవానిశంకర్, డిగ్రీ విద్యార్థులైన అనిల్‌కుమార్, చైతన్య చెడు అలవాట్లకు బానిసలుగా మారారు. ఈ క్రమంలో ఒకరికొకరు పరిచయం అయ్యారు. సులువుగా నగదు సంపాదించేందుకు చోరీలు మొదలు పెట్టారు. బాలుడు ఇటీవల నందివెలుగు కూడలిలోని హోటల్‌లో పనికి కుదిరాడు. మిగిలిన ముగ్గురు కూడా అక్కడకు చేరి పగలు పరిసరాల్లో రెక్కీ చేసి, రాత్రి సమయంలో దుకాణాల తాళాలు పగులగొట్టి చోరీలు చేయడం ప్రారంభించారు. కొద్ది రోజుల వ్యవధిలోనే నందివెలుగు, కొలకలూరు, ఖాజీపేట, సంగంజాగర్లమూడి గ్రామాల్లోని ఆరు దుకాణాల నుంచి అల్యూమినియం వంట సామగ్రి, నూనె డబ్బాలు, బియ్యం బస్తాలు, ఇతర వస్తువులు దొంగిలించారు. వరుసగా చోరీలు జరుగుతుండటంతో నిఘా ఉంచిన పోలీసులు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.2 లక్షల విలువైన వస్తువులను, చోరీలకు ఉపయోగించిన ఆటో, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. బాలుడిని జువైనల్ హోంకు తరలించారు. మిగిలిన ముగ్గురిని న్యాయస్థానంలో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు. బాలుడిపై గుంటూరులోనూ పోలీసులకు ఫిర్యాదులు ఉన్నాయి. భవానీశంకర్, అనిల్‌కుమార్‌లపై పెదకాకాని, నల్లపాడు పోలీస్ స్టేషన్లలో చోరీల కేసులు ఉన్నాయి.

## సామూహిక ఆత్మహత్యలపై వారణాసి పోలీసులు విచారణ

మండపేట: మండపేటకు చెందిన గుండవరపు కొండబాబు అతని భార్య, ఇద్దరు కుమారులు ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో సామూహిక ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై ఆ రాష్ట్రంలోని వారణాసి దశాసోమేద్ స్టేషన్ పోలీసులు స్థానికంగా విచారణ చేపట్టారు. తొలుత మండపేట పట్టణ పోలీస్టేషనుకు చేరుకొని ఇక్కడి సిబ్బంది సహకారంతో కొండబాబు కుటుంబం నివాసం ఉండే సత్యశ్రీ రోడ్డులోని ఇంటి వద్దకు వెళ్లి స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం సూసైడ్ నోట్‌లో రాసిన విధంగా కుమారులు పని చేసిన సెకండ్ హ్యాండ్ వాహనాలు విక్రయించే దుకాణాలకు వెళ్లగా సంబంధిత యజమానులు పరారీలో ఉన్నారు. అనంతరం తాపేశ్వరంలో ఉంటున్న దుకాణంలో పని చేసిన మహిళ ఇంటికి వెళ్లగా తాళం వేసి కనిపించింది. చేతి రాత ఆధారంగా కొన్ని బ్యాంకు దస్త్రాలను వారు పరిశీలన చేయనున్నట్లు తెలిసింది. శనివారం కూడా విచారణ కొనసాగుతుందని దశాసోమేద్ ఎస్సై బిపిన్‌పాండే తెలిపారు. ఆయనతోపాటు మరో కానిస్టేబుల్, పట్టణ ఎస్సై కోన అప్పారావు, సిబ్బంది విచారణలో పాల్గొన్నారు.

# రోహిత్‌కు వయసైపోయింది..

## అత్యుత్తమ దశ దాటేశాడు

తొలి టెస్టులో ఇంగ్లండ్ చేతిలో చావుదెబ్బతిన్న భారత జట్టు కీలకమైన రెండో టెస్టు కోసం నెట్స్‌లో చెమటోడ్చుతోంది. వైజాగ్‌లో ఇంగ్లీష్ జట్టు బజ్‌బాల్‌కు చెక్ పెట్టి సిరీస్ సమం చేయాలనే కసితో ఉంది. ఈ సమయంలో భారత సారథి రోహిత్ శర్మ పై ఇంగ్లండ్ మాజీ ఆటగాడు జెఫ్రీ బాయ్‌కాట్ సంచలన కామెంట్స్ చేశాడు.

డెయిలీ టెలీగ్రాఫ్‌లో మాట్లాడిన బాయ్‌కాట్.. 'కీలక ఆటగాళ్లైన కోహ్లీ, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజాలను భారత జట్టు మిస్ అవుతోంది. ఇక కెప్టెన్ రోహిత్ వయసైపోయింది. అతడికి ఇప్పుడు 37 ఏండ్లకు దగ్గరయ్యాడు. కెప్టెన్‌గా, ఆటగాడిగా అత్యుత్తమ దశ దాటేశాడు' అని అన్నాడు. అంతేకాదు స్టార్ ఆటగాళ్లు లేని భారత్‌ను ఓడించడం చాలా తేలికని బాయ్‌కాట్ తెలిపాడు. 'టీమిండియా ఇప్పుడు బలహీనంగా ఉంది. 12 ఏండ్ల రికార్డును బ్రేక్ చేసేందుకు ఇంగ్లండ్‌కు ఇదే గోల్డెన్ చాన్స్' అని బాయ్‌కాట్ వెల్లడించాడు. రోహిత్ ఉప్పల్ టెస్టులో దారుణంగా విఫలమయ్యాడు. మొదటి ఇన్నింగ్స్‌లో 24, రెండో ఇన్నింగ్స్‌లో39 పరుగులకే పరిమితమయ్యాడు.

ఇక సొంత గడ్డపై 2012లో ఇంగ్లండ్ చేతిలో 2–1తో టెస్టు సిరీస్ కోల్పోయిన భారత్.. ఆ తర్వాత అన్నింటా జయకేతనం ఎగురవేసింది. కోహ్లీ సారథ్యంలో అగ్రశ్రేణి జట్లకు షాకిచ్చి ఏకంగా వరల్డ్ నంబర్ 1 ర్యాంక్‌కు ఎగబాకింది. ఉప్పల్ టెస్టు ఓటమితో ఇప్పుడు డబ్ల్యూటీసీ



ర్యాంకింగ్స్‌లో భారత్ ఐదో స్థానంలో నిలిచింది.

షోయబ్ బషీర్

విశాఖపట్టణంలో శుక్రవారం జరిగే టెస్టుకు బెన్ స్టోక్స్ సేన గట్టిగానే రెడీ అవుతోంది. స్పిన్ పిచ్ ఉంటుందనే వార్తల నేపథ్యంలో ముగ్గురు స్పెషలిస్ట్ స్పిన్నర్లతో ఆడనుంది. గురువారం ఇంగ్లండ్ తుదిజట్టును ప్రకటించింది. గాయపడిన స్టార్ స్పిన్నర్ జాక్ లీచ్ స్థానంలో షోయబ్ బషీర్, మార్క్ వుడ్ బదులు వెటరన్ బౌలర్ జేమ్స్ అండర్సన్ జట్టులోకి వచ్చారు. ఇంగ్లండ్ తుది జట్టు : జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్(కెప్టెన్), బెన్ ఫోక్స్, రెహాన్ అహ్మద్, టామ్ హర్ట్లే, షోయబ్ బషీర్, జేమ్స్ అండర్సన్.

# సొంతగడ్డపై ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్..

## 24 మందితో టీమిండియా స్క్వాడ్

ప్రతిష్ఠాత్మక ఎఫ్ఐహెచ్ ప్రో- లీగ్ 2023-24 కోసం హాకీ ఇండియా పటిష్ఠమైన స్క్వాడ్‌ను ప్రకటించింది.

భువనేశ్వర్, రూర్కెలాలో జరిగే ఈ టోర్నీ కోసం 24 మందితో కూడిన పురుషుల బృందాన్ని ఎంపిక చేసింది. ఇద్దరు గోల్ కీపర్లు, ఏడుగురు డిఫెండర్లు, ఎనిమిది మంది మిడ్ ఫీల్డర్లు, ఏడుగురు ఫార్వర్డ్స్‌తో కూడిన స్క్వాడ్‌ను గురువారం వెల్లడించింది.



హర్మన్‌ప్రీత్ సింగ్ కెప్టెన్‌గా, హార్దిక్ సింగ్ వైస్ కెప్టెన్‌గా ఉన్న ఈ బృందంలో అరిజీత్ సింగ్ హుందాల్, విష్ణుకాంత్ సింగ్‌లు చోట దక్కించుకున్నారు. ఈ లీగ్‌లో టీమిండియా బలమైన స్పెయిన్, నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా, ఐర్లాండ్‌తో తలపడనుంది. పారిస్ ఒలింపిక్స్ నేపథ్యంలో నెదర్లాండ్స్‌కు చెందిన హెర్మన్ క్రూయిస్‌ను ఈమధ్యే హై పర్మార్మెన్స్ కోచ్‌గా నియమించిన విషయం తెలిసిందే

గోల్ కీపర్లు : శ్రీజేష్ పరట్టు రవీంద్రన్, కృష్ణన్ బహదూర్ పాఠక్.

డిఫెండర్లు : జర్మన్‌ప్రీత్ సింగ్, సుమిత్, జుగ్‌రాజ్ సింగ్, అమిత్ రొహిదాస్, హర్మన్‌ప్రీత్ సింగ్(కెప్టెన్), వరుణ్ కుమార్, సంజయ్, విష్ణుకాంత్ సింగ్.

మిడ్‌ఫీల్డర్లు : హార్దిక్ సింగ్(వైస్ కెప్టెన్), వివేక్ సాగర్ ప్రసాద్, మన్‌ప్రీత్ సింగ్, నీలకంఠ శర్మ, షంషేర్ సింగ్, రాజ్‌కుమార్ పాల్, రవిచంద్ర సింగ్.

ఫార్వర్డ్స్ : లలిత్ కుమార్ ఉపాధ్యాయ్, మందీప్ సింగ్, గుర్జంత్ సింగ్, సుఖ్‌జీత్ సింగ్, అభిషేక్, ఆకాశ్‌దీప్ సింగ్, అరైజీత్ సింగ్.

తొలి ఎడిషన్‌లో భువనేశ్వర్‌లో ఫిబ్రవరి 10 నుంచి 16వ తేదీ వరకు మ్యాచ్‌లు జరుగనున్నాయి. తొలి మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సేన స్పెయిన్‌ను ఢీకొట్టనుంది. అనంతరం ఫిబ్రవరి 19 నుంచి రూర్కెలా వేదికగా టోర్నీ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 25న ఫైనల్ మ్యాచ్ ఉ ండనుంది.

# వైజాగ్ టెస్టుకు ఇంగ్లండ్ వెటరన్..

## ఖాయమైన యువ స్పిన్నర్ అరంగేట్రం

భారత జట్టుతో రెండో టెస్టు కోసం ఇంగ్లండ్ జట్టు ప్రాక్టీస్ వేగం పెంచింది. ఇప్పటికే విశాఖపట్టణంలో చేరుకున్న బెన్ స్టోక్స్ సేన శు క్రవారం జరిగే టెస్టు కోసం తుది జట్టును ప్రకటించింది.

ఐదు టెస్టుల సిరీస్‌లో1–0తో ఆధిక్యంలో ఉన్న ఇంగ్లండ్ ఈ టెస్టులో రెండు మార్పులతో బరిలోకి దిగనుంది. గాయపడిన స్టార్ స్పిన్నర్ జాక్ లీచ్ స్థానంలో షోయబ్ బషీర్ ఎంపికయ్యాడు. దాంతో, ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అదరగొట్టిన ఈ కుర్రాడు వైజాగ్ టెస్టులో అరంగేట్రం చేయడం ఖాయమైంది.

మార్క్ వుడ్ ప్లేస్‌లో వెటరన్ బౌలర్ జేమ్స్ అండర్సన్ జట్టులోకి వచ్చాడు. ఫస్ట్ క్లాస్‌లో బషీర్ ఆడింది ఆరు మ్యాచులే అయినా 3.30 ఎకానమీతో 10 వికెట్లు పడగొట్టాడు. వాస్తవానికి తొలి టెస్టులోనే అతడు ఆడాల్సింది. కానీ, పాకిస్థాన్ మూలాల నేపథ్యంలో వీసా ఆలస్యం కారణంగా అబుదాబీలోనే చిక్కుకొనిపోయాడు. బీసీసీఐ జోక్యం చేసుకోవడంతో అతడికి వీసా మంజూరైంది.

ఇంగ్లండ్ తుది జట్టు : జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్ (కెప్టెన్), బెన్ ఫోక్స్, రెహాన్ అహ్మద్, టామ్ హర్ట్లే, షోయబ్ బషీర్, జేమ్స్ అండర్సన్.

స్వింగ్, రివర్స్ సింగ్‌కు పెట్టింది పేరైన అండర్సన్ 700 వికెట్ల మైలురాయికి దగ్గర్లో ఉన్నాడు. ఒకవేళ వైజాగ్ టెస్టులో అతడు 10 వికెట్లు తీస్తే.. లెజెండరీ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్, దివంగత ఆస్ట్రేలియా లెగ్ స్పిన్నర్ షేన్ వార్న్‌ల తర్వాత 700 వికెట్లు తీసిన





మూడో బౌలర్‌గా చరిత్ర సృష్టిస్తాడు.

జేమ్స్ అండర్సన్

ఉప్పల్ టెస్టులో తొలి రెండు రోజులు అసలు పోటీలోనే లేని ఇంగ్లండ్ సంచలన విజయం నమోదు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో బెన్ స్టోక్స్(70) ఒక్కడే పోరాడగాఅ.. రెండో ఇన్నింగ్స్‌లో ఓలీ పోప్(196) వీరోచిత శతకంతో విరుచుకుపడ్డాడు. స్వీప్, రివర్స్‌స్వీప్ షాట్లే ఆయుధంగా భారత స్పిన్ ద్వయం జడేజా, అశ్విన్‌ల లయను దెబ్బకొట్టాడు. టెయిలెండర్లతో కలిసి జట్టుకు 420 పరుగుల భారీ స్కోర్ అందించాడు. ఆ తర్వాత అరంగేట్రం స్పిన్నర్ టామ్ హర్ట్లే తిప్పేశాడు. అతడు ఏడు వికెట్లు తీయడంతో భారత జట్టు 28 పరుగుల తేడాతో మ్యాచ్ చేజార్చుకుంది. వైజాగ్‌లోనూ బషీర్, హర్ట్లే, రెహాన్ అహ్మద్ త్రయం టీమిండియా బ్యాటర్లను ఇరుకున పెట్టేందుకు సిద్ధమవుతున్నారు.

# ముంబై రంజీ జట్టులో విధ్వంసక ఓపెనర్.. ఇక బౌలర్లకు చుక్కలే

ముంబై విధ్వంసక ఓపెనర్ పృథ్వీ షా పునరగామనం చేయనున్నాడు. మోకాలి సర్జరీ నుంచి కోలుకున్న షా రంజీ స్క్వాడ్ లో చోటు దక్కించుకున్నాడు.

నేషనల్ క్రికెట్ అకాడమీ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ రావడంతో ముంబై క్రికెట్ అసోసియేషన్ అతడిని రంజీ జట్టుకి సెలెక్ట్ చేసింది. ఈ డాషింగ్ బ్యాటర్ అజింక్యా రహానే నేతృత్వంలోని ముంబై జట్టుతో కలువనున్నాడు. ఫిబ్రవరి 2వ తేదీన బెంగాల్‌తో జరిగే మ్యాచ్‌లో షా బరిలోకి దిగే చాన్స్ ఉంది. గత రంజీ సీజన్‌లో ట్రిపుల్ సెంచరీతో చెలరేగిన షా ముంబైకి శుభారంభాలు ఇచ్చేందుకు తహతహ లాడుతున్నాడు.

ముంబై స్క్వాడ్ : అజింక్యా రహానే(కెప్టెన్), శివం దూబే, పృథ్వీ షా, జయ్ బిస్తా, భూపేన్ లల్వానీ, అమోగ్ భక్తల్, సువేద్ పర్కార్, ప్రసాద్ పవార్(వికెట్ కీపర్), హార్తిక్ తమోర్(వికెట్ కీపర్), సుయాన్ష్ షెడ్గే, తనుష్ కొటియన్, అథర్వ అంకొలేకర్, ఆదిత్య ధుమాల్, మోహిత్ అవస్తి, ధవల్ కులకర్ణి, రోయ్‌స్టన్ డైస్, సిల్వెస్టర్ డిసౌజా.

పృథ్వీ షా ఐపీఎల్ 16వ సీజన్ లో దారుణంగా విఫలమయ్యాడు. అయినా సరే ఢిల్లీ షాను 17వ సీజన్ కోసం అట్టిపెట్టుకుంది. 2023 ఎడిషన్‌లో తనపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును నట్టేట ముంచాడు. ఈ విధ్వంసక ఓపెనర్ 8 మ్యాచుల్లో ఒక హాఫ్ సెంచరీతో కలిపి 106 పరుగులు చేశాడంతే. అతడితో పాటు మనీశ్





పాండే, మిచెల్ మార్ష్ భారీ స్కోర్లు చేయకపోవడంతో ఢిల్లీ ప్లే ఆఫ్స్ అవకాశాలు దెబ్బతిన్నాయి.

ఐపీఎల్‌లో చెత్త ప్రదర్శనతో వెస్టిండీస్ పర్యటనకు సెలెక్టర్లు పృథ్వీని పక్కన పెట్టారు. మళ్లీ భారత జట్టులోకి రావాలంటే పరుగులు సాధించడం ఒక్కటే మార్గమని అనుకున్న షా.. ఇంగ్లండ్‌లో జరిగిన వన్డే కప్‌తో చితక్కొట్టాడు. సొమర్‌సెట్ జట్టుపై డబుల్ సెంచరీ (244), దుర్హం జట్టుపై సెంచరీ(125 నాటౌట్)తో చెలరేగాడు. అయితే.. మోకాలి గాయంతో టోర్నీ మధ్యలోనే షా స్వదేశానికి వచ్చేశడు. ఇరానీ కప్‌తో పాటు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలకు దూరమైన ఈ స్టార్ బ్యాటర్ రంజీల్లో తడాఖా చూపేందుకు ఎదురుచూస్తున్నాడు.

# అజేయ భారత్ అరుదైన ఫీట్.. లీగ్ చరిత్రలో తొలి జట్టుగా రికార్డు

దక్షిణాఫ్రికా గడ్డపై జరుగుతున్న అండర్ –19 వరల్డ్ కప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టు అజేయంగా దూసుకెళ్తోంది.

ఆడిన మూడు మ్యాచుల్లో మూడింటా జయకేతనం ఎగురవేసింది. విశేషం ఏంటంటే.. ఈ మూడింటా 200 పరుగుల తేడాతో గెలుపొందింది. దాంతో, టోర్నీ చరిత్ర ఈ ఫీట్ సాధించిన తొలి జట్టుగా యువ భారత్ రికార్డు నెలకొల్పింది.

బుధవారం సూపర్ సిక్స్‌లో భాగంగా న్యూజిలాండ్‌పై ముషీర్ ఖాన్ వరుసగా రెండో సెంచరీతో చెలరేగాడు. అనంతరం బౌలర్లు సైమీ కుమార్ పాండే (4/19) , రాజ్ లింబానీ(2/17)లు విజృంభించడంతో కివీస్‌ను 214 పరుగుల తేడాతో మట్టికరిపించింది.

అండర్ –19 ప్రపంచ కప్‌లో ఉదయ్ సహరన్ నేతృత్వంలోని భారత జట్టు ఆల్‌రౌండ్ షోతో రఫ్ఫాడిస్తోంది. తొలుత బ్యాటుతో బాదేసి.. ఆ తర్వాత బంతితో ప్రత్యర్థి జట్ల పని పడుతోంది. ఆరంభ పోరులో ఐర్లాండ్‌పై 201 రన్స్ తేడాతో గెలుపొందింది. ఆతర్వాత పసికూన అమెరికాను ఓ ఆట ఆడుకున్న భారత్ 201 పరుగుల తేడాతో ఓడించింది. ఫేవరేట్ న్యూజిలాండ్‌పై విజయంతో టీమిండియా 'గ్రూప్ ఏ'లో టాప్‌లో ఉంది. శుక్రవారం జరిగేపోరులో ఉదయ్ సహరన్ సేన నేపాల్‌ను ఢీ కొట్టనుంది. ఆ మ్యాచ్‌లో గనుకు గెలిస్తే 8





పాయింట్లతో సెమీస్‌కు మరింత చేరువైంది.

టీమిండియా విజయాల్లో రంజీ పరుగుల వీరుడు సర్ఫరాజ్ ఖాన్ తమ్ముడు ముషీర్ ఖాన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈటోర్నీలో ఓ రేంజ్‌లో ఆడుతున్న ముషీర్ అమెరికా, న్యూజిలాండ్‌పై సెంచరీలతో ప్రకంపనలు సృష్టిస్తున్నాడు. నాలుగు మ్యాచుల్లో రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ బాదిన అతడు 325 పరుగులతో టోర్నీ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కెప్టెన్ ఉదయ్ సహరన్ 208 రన్స్‌తో ఐదో స్థానంలో ఉన్నాడు. ఇక బౌలర్ల జాబితాలో స్పిన్నర్ సౌమీ పాండే 12 వికెట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

# ఇఫ్తికర్ అహ్మద్ ఓవరాక్షన్.. షఫీక్ మీదమీదకు వెళ్లి రచ్చ

పాకిస్తాన్ క్రికెటర్లు ఇఫ్తికర్ అహ్మద్, అసద్ షఫీక్ మైదానంలో గొడవపడ్డారు. ఇఫ్తికర్ ఓవరాక్షన్ చేయడంతో అందుకు షఫీక్ కూడా గట్టిగానే బదులిచ్చాడు.

ఈ క్రమంలో వాగ్వాదం ముదిరి ఇద్దరూ కొట్టుకునే స్థితికి వచ్చారు. అంతలో సహచర ఆటగాళ్లు జోక్యం చేసుకుని ఇద్దరినీ విడదీయడంతో గొడవ సద్దుమణిగింది. సింధ్ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా కరాచి ఘాజి, లర్కానా చాలెంజర్స్ మధ్య మ్యాచ్ సందర్భంగా బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది. కాగా కరాచి జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇఫ్తికర్ అహ్మద్.. బౌలింగ్‌లో అసద్ షఫీక్ వరుసగా సిక్సర్, ఫోర్ బాదాడు. ఆ తర్వాత అంటే.. ఇన్నింగ్స్ ఎనిమిదో ఓవర్లో ఇఫ్తికర్ అహ్మద్ అద్భుతమైన బంతితో అసద్‌ను అవుట్ చేశాడు.

ఈ క్రమంలో అసద్‌ను ఉద్దేశించి ఏవో వ్యాఖ్యలు చేస్తూ అతడి మీదమీదకు వెళ్లాడు. దీంతో అసద్ కూడా గొడవకు సిద్ధమయ్యాడు. ఆన్ ఫీల్డ్ అంపైర్లు, ఫీల్డర్లు వచ్చి ఇద్దరికి నచ్చజెప్పి పక్కకుతీసుకువెళ్లారు. ఇక ఈ మ్యాచ్‌లో కరాచి విధించిన 161 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో లర్కానా 92 పరుగులకే ఆలౌట్ అయింది. స్పిన్‌ఆల్‌రౌండర్ ఇఫ్తికర్ అహ్మద్‌కు మూడు వికెట్లు దక్కాయి. అంతకంటే ముందు 69 పరుగులు కూడా సాధించాడు.

క్షమాపణ చెప్పాడు..

మైదానంలో తాను అలా ప్రవర్తించి ఉండకూడదంటూ ఇఫ్తికర్ అహ్మద్ పశ్చాత్తాపం వ్యక్తం చేశాడు. ఈ మేరకు ఎక్స్ వేదికగా.. "ఈరోజు మైదానంలో నేను ప్రవర్తించిన తీరుకు క్షమాపణలు కోరుతున్నా.





నిజానికి నేనలా చేసి ఉండకూడదు.

కానీ అప్పుడు ఆ క్షణంలో ఎందుకో అలా చేసేశాను. ఇప్పటికే అసద్ షఫీక్ భాయ్‌ను నేను వ్యక్తిగతంగా సారీ చెప్పాను.మ్యాచ్ ముగిసిన తర్వాత ఆయనతో మాట్లాడాను. ఇద్దరం కలిసి చాలా ఏళ్లు క్రికెట్ ఆడిన విషయాలను గుర్తుచేసుకున్నాం" అని 33 ఏళ్ల ఇఫ్తికర్ అహ్మద్ తెలిపాడు.

పాక్ తరఫున టెస్టుల్లో రాణించి

కాగా పాక్ తరఫున 2010లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన అసద్ షఫీక్.. 2020లో తన చివరి మ్యాచ్ ఆడాడు. పాకిస్తాన్ తరఫున 77 టెస్టుల్లో 466, వన్డేల్లో 1336. టీ20లలో 192 పరుగులు సాధించాడీ 38 ఏళ్ల రైట్‌హ్యాండ్ బ్యాటర్. అతడి ఖాతాలో మూడు టెస్టు వికెట్లు కూడా ఉన్నాయి.

# గాయంతో 6 నెలలుగా దూరం.. రంజీతో

## రీఎంట్రీ ఇచ్చిన బ్యాడ్ లక్ ప్లేయర్..

టీం ఇండియా నుంచి దూరంగా ఉన్న యువ తుఫాన్ బ్యాట్స్‌మెన్ పృథ్వీ షా తిరిగి రాబోతున్నాడు. మోకాలి గాయం కారణంగా గత 6 నెలలుగా మైదానానికి దూరంగా ఉన్న పృథ్వీ..

ఇప్పుడు రంజీ క్రికెట్ ద్వారా పునరాగమనం చేయనున్నాడు. శు క్రవారం నుంచి కోల్‌కతాలో బెంగాల్‌తో జరగనున్న రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ముంబై జట్టులో పృథ్వీ షా చోటు దక్కించుకున్నాడు.

ఇంగ్లండ్ కౌంటీ క్రికెట్ 2023లో నార్తాంప్టన్‌షైర్ తరపున ఆడుతున్న పృథ్వీ షా, దర్హామ్‌తో జరిగిన మ్యాచ్‌లో గాయపడ్డాడు. మోకాలి గాయం కారణంగా మధ్యలోనే మైదానాన్ని వీడాడు. దీని తర్వాత అతనికి శస్త్రచికిత్స జరిగింది. ఇప్పుడు పూర్తిగా కోలుకున్న పృథ్వీ షా రంజీ జట్టుకు ఎంపికయ్యాడు. ప్రస్తుతం ముంబై జట్టుకు అజింక్యా రహానే నాయకత్వం వహిస్తుండగా, షమ్స్ ములానీ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇప్పుడు 16 మంది సభ్యులతో కూడిన జట్టులోకి పృథ్వీ రావడంతో ప్లేయింగ్ ఎలెవన్‌లో మార్పు వచ్చే అవకాశం ఉ ంది. ముంబై ఓపెనర్ భూపెన్ లాల్వానీ ఈసారి రంజీ టోర్నీలో మంచి ప్రదర్శన కనబరిచాడు. ఇప్పటి వరకు 314 పరుగులు చేసిన లాల్వానీ జట్టు నుంచి తప్పుకునే అవకాశం లేదు. అయితే, బెంగాల్‌పై పృథ్వీ షాను బరిలోకి దింపితే మరో ఓపెనర్ జై బిస్తా జట్టుకు దూరమయ్యే అవకాశం ఉంది. దీని ప్రకారం ఫిబ్రవరి 2 నుంచి ప్రారంభం కానున్న మ్యాచ్ ద్వారా పృథ్వీ షా మళ్లీ దేశవాళీ బరిలోకి దిగుతాడో లేదో వేచి చూడాలి.

ముంబై రంజీ జట్టు: అజింక్య రహానే (కెప్టెన్), పృథ్వీ షా, జే బిస్తా, భూపేన్ లాల్వానీ, శివమ్ దూబే, అమోఘ్ భత్కల్, సువేద్ పార్కర్, ప్రసాద్ పవార్ (వికెట్ కీపర్), హార్దిక్ తమోర్ (వికెట్ కీపర్), సూర్యాంశ్ షెడ్గే, తనుష్ కొట్యాన్, అథర్వ అంకోలేకర్ , ఆదిత్య ధుమాల్, మోహిత్ అవస్థి, ధవల్ కులకర్ణి, రాయ్‌స్టన్ డయాస్, సిల్వెస్టర్ డిసౌజా.

పృథ్వీ షా కెరీర్.. టీమిండియా తరపున 5 టెస్టు మ్యాచ్‌లు ఆడిన పృథ్వీ షా 1 సెంచరీ, 2 అర్ధసెంచరీలతో 339 పరుగులు చేశాడు. అతను 6 వన్డేల్లో మొత్తం 189 పరుగులు చేశాడు. అతను 1 T20 మ్యాచ్‌లో కూడా భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు.

# సర్ఫరాజ్ ఖాన్ లేదా రజత్ పాటిదార్..

## విశాఖలో అరంగేట్రం చేసేదెవరు

భారత్–ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్టుల సిరీస్‌లో రెండో టెస్టు విశాఖపట్నంలో జరగనుంది. అయితే టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్ ఏలా ఉంటుందనే అంశంపై కీలక చర్చలు జరుగుతున్నాయి. తొలి 2 టెస్టు మ్యాచ్‌ల నుంచి విరాట్ కోహ్లీ తన పేరును ఉ పసంహరించుకున్నాడు. దీంతో పాటు రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్ గాయం కారణంగా ఆడలేరు. తాజాగా యువ బ్యాట్స్‌మెన్ సర్ఫరాజ్ ఖాన్ టీమ్ ఇండియాలో చోటు దక్కించుకున్నాడు. అలాగే టీమ్ ఇండియా మిడిలార్డర్‌లో రజత్ పాటిదార్ కూడా ఉంటాడు. సర్ఫరాజ్ ఖాన్ లేదా రజత్ పాటిదార్.. ప్లేయింగ్ ఎలెవన్‌లో ఏ ఆటగాడికి అవకాశం దక్కుతుంది? ఈ ప్రశ్నకు టీమిండియా బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ సమాధానమిచ్చాడు. సర్ఫరాజ్ ఖాన్, రజత్ పాటిదార్ మధ్య ఎంపిక అంత సులభం కాదని టీమిండియా బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ అభిప్రాయపడ్డాడు. ఇద్దరూ అద్భుతమైన ఆటగాళ్లు. దేశవాళీ క్రికెట్‌లో సర్ఫరాజ్ ఖాన్, రజత్ పటీదార్ల ప్రదర్శన ఎంత అద్భుతంగా ఉందో మనం చూశాం. ఈ రకమైన వికెట్‌పై, సర్ఫరాజ్ ఖాన్, రజత్ పాటిదార్ ఇద్దరూ X ఫ్యాక్టర్‌గా నిరూపించగలరని నేను నమ్ముతున్నాను. అయితే ఈ ఇద్దరిలో ఒకరిని ఎంచుకోవాల్సి వస్తే అది అంత సులువు కాదని తెలిపాడు.

'రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ నిర్ణయం తీసుకుంటారు..'

సర్ఫరాజ్‌ఖాన్, రజత్ పటీదార్‌లలో ఎవరికి అవకాశం దక్కాలనే దానిపై కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ నిర్ణయం తీసుకుంటారని విక్రమ్ రాథోడ్ అన్నాడు. ప్లేయింగ్ ఎలెవన్ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఎంపిక చేయనున్నారు. దీంతో పాటు విశాఖ పిచ్‌పై టీమిండియా బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ప్రస్తుతం పిచ్‌పై ఊహాగానాలు చేయడం కష్టమని అన్నాడు. అయితే, ఈ పిచ్‌పై స్పిన్నర్లకు సహాయం అందుతుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**